www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA

**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.

ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com

సంపుటి : 31 సంచిక : 340 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Tuesday, March,24, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00

# సిగ్నల్ 'ఫ్రీ' సిటీగా హైదరాబాద్



## రూ.24,000 కోట్లతో 74 కి.మీ మెట్రో విస్తరణ ప్రణాళిక

- ఎయిర్‌పోర్ట్‌కు మెట్రో కనెక్టివిటీ కల్పించాలనే లక్ష్యం

ఎలివేటెడ్ కారిడార్లు, మల్టీ లెవెల్ పార్కింగ్, సిగ్నల్ తగ్గింపు : సీఎం రేవంత్

## నగర ట్రాఫిక్ నియంత్రణకు "ఆపరేషన్ రోప్"

హైదరాబాద్,మార్చి,23:
హైదరాబాద్ నగర అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశంలో కీలక ప్రకటనలు చేశారు. హైదరాబాద్ నగరంలోని ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం, మూసీ నది పునరుద్ధరణ వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికను ప్రభుత్వం సిద్ధం చేసిందని తెలిపారు. శాసన మండలి వేదికగా మాట్లాడిన ఆయన, నగర అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని ఆయన కోరారు.
హైదరాబాద్ మహానగరంతో పాటు ముంబై, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లో ట్రాఫిక్, వర్షాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని సీఎం అన్నారు.
హైదరాబాద్ ను చారిత్రాత్మక నగరంగా అభివర్ణిస్తూ.. మానవ తప్పిదాల వల్లే సమస్యలు పెరిగాయని అన్నారు. ఇక నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం రోడ్లను మూడు వర్గాలుగా విభజించడం, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం, సిగ్నల్ వ్యవస్థ తగ్గింపు, మల్టీ లెవెల్ పార్కింగ్ సిస్టమ్ ఏర్పాటు, "ఆపరేషన్ రోప్" అమలు వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఇకమారో వైపు హైదరాబాద్ మెట్రోను మరింత విస్తరించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రణాళిక రూపొందించింది.
రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఎయిర్ పోర్ట్‌కు మెట్రో కనెక్టివిటీ కల్పించే లక్ష్యం వంటి కేంద్ర సూచనలతో మెట్రోను ముందుకు తీసుక బోతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో జైపాల్ రెడ్డి, వైఎస్ రాజశేఖర రెడ్డి హయాంలో మెట్రో ప్రాజెక్ట్ ప్రారంభమైందని సీఎం గుర్తుచేశారు. నిర్లక్ష్యం కారణంగా దేశంలో హైదరాబాద్ మెట్రో ర్యాంక్ 12 పడిపోయిందని అన్నారు. అలాగే నగరంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు పరిశ్రమలను నగర బయటకు తరలిస్తున్నామని సీఎం తెలిపారు. సుమారు 9 వేల ఎకరాల భూమి అందుబాటులోకి తీసుక వచ్చి మల్టీ యూజ్ జోన్లుగా అభివృద్ధి చేయబోతున్నట్లు తెలిపారు.
అలాగే అపార్టుమెంట్ల నిర్మాణంతో గృహావసరాలకు పరిష్కారం, మూసీ నది పునరుద్ధరణ వంటి విషయాలపై ఫోకస్ చేసినట్లు తెలిపారు. మూసి నది అభివృద్ధిపై సీఎం మాట్లాడుతూ.. గంగా, సబర్మతి నదుల తరహాలో మూసీని కూడా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.



దేశంలో సరిపడా..

## ఇంధన నిల్వలు

దేశ ప్రజలపై భారం పడకుండా చర్యలు
పెట్రోల్‌లో 20శాతం ఇథనాల్ కలుపుతున్నాం
లోక్‌సభలో ప్రధాని మోదీ కీలక ప్రకటన


న్యూఢిల్లీ, మార్చి 23: గల్ఫ్ దేశాల్లో యుద్ధం కారణంగా అనేక సమస్యలు వస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. లోక్‌సభలో ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక అంశాలపై అనేక సవాళ్లు ఎదుర్కొంటు న్నామని అన్నారు. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచి ముడిచమురు, గ్యాస్ వస్తోందని తెలిపారు. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణి జ్యం దెబ్బతింటోందని వివరించారు. ముడిచము రును సముద్ర మార్గం ద్వారానే మనం తెచ్చుకు ంటున్నామని అన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నా మని ప్రధాని మోడీ తెలిపారు. అదేవిధంగా గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితం గా స్వదేశానికి తీసుకొ చ్చామని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల్లో భారతీయుల భద్రతపై నిరంతరం చర్చలు జరిపామని గుర్తు చేశారు.

## ఆలయంలో రెచ్చిపోయిన పూజారులు..!



ముంబై: ఒక ఆలయంలోని పూజారులు రెచ్చిపోయా రు. కొందరు భక్తులను ఈడ్చుకెళ్లారు. వారిని కొట్టడం తోపాటు పిడిగుద్దులు కురిపించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. స్థానిక జ్యోతి బా ఆలయంలో ఉదయం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కాగా, సాంప్రదాయ ప్రదక్షిణ, హారతి సమయంలో కొందరు భక్తులు దురుసుగా ప్రవర్తించినట్లు ట్రస్ట్ ఆరోపించింది. హారతి కార్యక్రమానికి వారు అంతరా యం కలిగించినట్లు తెలిపింది.

## రైతు భరోసారూ.15 వేలకు ఎప్పుడు పెంచుతారో చెప్పండి



- గత బడ్జెట్‌లో ఇచ్చిన హామీలేమయ్యాయి
- పూర్తి పూర్తిస్థాయిలో అమలుకాని ఆరు గ్యారెంటీలు...
- కాంగ్రెస్ ప్రభుత్వంపై సభలో హరీశ్ ప్రశ్నల వర్షం...


**హైదరాబాద్,మార్చి,23:**తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.గత బడ్జెట్‌లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించిన ఆయన, క్షేత్రస్థాయిలో గ్యారంటీల అమలు తీరుపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని హరీష్ రావు మండిపడ్డారు. "భట్టి విక్రమార్క మాటలకుఅర్థాలే వేరులేఅన్నట్టుగా రాష్ట్రపరిస్థితి ఉంది"అంటూ ఎద్దేవా చేశారు. రుణమాఫీవిషయంలో ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు, వాస్తవాలకు పొంతన లేదని ఆరోపించారు. వేలాది మంది రైతులకు ఇప్పటికీ రుణమాఫీ వర్తించలేదని, రైతులు బ్యాంకు చుట్టూతిరుగుతున్నారని గుర్తు చేశారు. గతంలో కరోనావంటి కష్టకాలంలో కూడా తాము (బీఆర్ఎస్) రైతుబంధును నిరంతరాయంగా ఇచ్చామని హరీష్ రావు తెలిపారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కేవలంఎన్నికలు వచ్చినప్పుడే రైతు భరోసా ఇస్తోందని, ఒక్క పంటకు కూడా సరిగ్గా పెట్టుబడి సాయం అందడంలేదని విమర్శించారు.



## మొయినాబాద్ డ్రగ్స్ కేసు నిందితులకు పోలీస్ కస్టడీ

హైదరాబాద్: మొయినాబాద్ డ్రగ్స్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టైన నిందితులను పోలీస్ కస్టడీకి ఇవ్వడా నికి కోర్టు అనుమతి ఇచ్చింది. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిందితులుగా ఉన్న పైలట్ రోహిత్‌రెడ్డి, రితేష్‌రెడ్డి, నమిత్ శర్మలను మూడు రోజుల పాటు పోలీస్ కస్టడీకి ఇవ్వాలని ఉప్పర్‌పల్లి కోర్టు ఆదేశించింది. విచారణలో భాగంగా మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసుల అభ్యర్థనపై కోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. కోర్టు అనుమతితో నిందితులను రేపటి నుంచి కస్టడీకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టనున్నారు. ఈ కేసులో డ్రగ్స్ సరఫరా, నెట్‌వర్క్‌కు సంబంధించిన కీలక విషయాలను వెలికితీయాలని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారగా, కస్టడీ విచారణలో మరిన్ని కీలక వివరాలు బయటపడే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు.

## సూడాన్ ఆస్పత్రిపై డ్రోన్ దాడి.. 64 మంది మృతి




**న్యూఢిల్లీ,మార్చి,23:**ఆధిపత్య పోరులో భాగంగా ఓ వర్గం ఆస్పత్రిపై దాడి చేయడంతో 64 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ సంఘటన సూడాన్ చోటు చేసుకుంది. అనేక సంవత్సరాలుగా ఆధిపత్య పోరుతో అట్టుడుకుతున్న ఈ ప్రాంతంలో నిత్యం ఇలాంటి దారుణ సంఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి.
తాజాగా ఈద్-అల్-ఫితర్ పండుగ వేళ తూర్పు డార్ఫర్ రాష్ట్ర రాజధాని 'ఎడ్ డేన్' (జు౹ ఖువఊఅ) లోని టీచింగ్ ఆస్పత్రిలో జరిగిన డ్రోన్ దాడి చేశారు. ఈ దాడిలో 64 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో 13 మంది చిన్నారులు, ఒక డాక్టర్, ఇద్దరు నర్సులు కూడా మరణించినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ధృవీకరించారు.



## శోభాయాత్ర ప్రశాంతంగా సాగేలా ఏర్పాటు చేస్తున్నాం: సీపీ సజ్జనార్

హైదరాబాద్, మార్చి 23:
శ్రీరామ నవమిని పురస్కరించుకుని ప్రతిఏటా హైదరాబాద్‌లో వైభవంగా శ్రీరాముని శోభాయాత్రను నిర్వహిస్తారు. ఈ సారి కూడా శోభయాత్రను నిర్వహిం చేందుకు సన్నాహాలు ప్రారంభించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో సమావేశం అయ్యారు. నగరంలో శ్రీరాముని శోభయాత్రలో నిర్వాహకులు కొన్ని నియమాలను తప్పకుండా పాటించాలని చెప్పారు. సీపీ సజ్జనార్ మాట్లాడుతూ.. 'శ్రీరామ నవమి ఉత్సవ కమిటితో సమన్వయ సమావేశం నిర్వహించాం. 16 ఏళ్లుగా శోభ యాత్ర సమర్థవంతగా, విజయవం తంగా జరుగుతుంది. ఈ సారి కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తాం.



హర్మూజ్‌ను దాటిన భారత నౌకలు..


## జగ్ వసంత్, పైన్ గ్యాస్

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌కు చెందిన రెండు నౌకలు హర్మూజ్ జలసంధిని దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయి. పెర్షియన్ గల్ఫ్ నుంచి భారత నౌకలు జగ్ వసంత్, పైన్ గ్యాస్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సోమవారం ఉదయం హర్మూజ్‌ను దాటాయి. త్వరలోనే ఈ నౌకలు దేశీయ పోర్టులకు చేరనున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశీయంగా గ్యాస్ కొరత నేపథ్యంలో ఈ నౌకల రాకతో గ్యాస్ లభ్యత పెరిగే అవకాశమున్నట్టు చెబుతున్నారు.ఫిబ్రవరి 29న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల అనంతరం హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో నౌకల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. వందలాది నౌకలు ఇరాన్-ఒమన్ మధ్యన నిలిచిపోయాయి.

## ఏపీ, తెలంగాణ కోర్టులకు బాంబు బెదిరింపులు..!?



ములుగు,మార్చి 23: తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని రెండు కీలకమైన కోర్టులకు సోమవారం)బాంబు బెదిరింపులు రావడం తీవ్ర కలకలం సృష్టించింది. మచిలీపట్నం (బందర్), తెలంగాణలోని ములుగు జిల్లా కోర్టులను లక్ష్యంగా చేసుకుని అజ్ఞాత వ్యక్తులు పంపిన ఈమెయిల్స్ న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులను భయాందోళనకు గురిచేశాయి. ఒకే తరహాలో ఈమెయిల్స్ రావడం వెనుక ఏదైనా కుట్ర ఉందా అనే కోణంలో తెలంగాణ, ఏపీ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు రావడం సంచలనం సృష్టించింది. జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తికి అజ్ఞాత వ్యక్తి నుంచి బాంబు ఉందనే మెయిల్ రావడంతో ఒక్కసారిగా అంతా అప్రమత్తమయ్యారు. ప్రాణహాని ఉంటుందనే భయంతో న్యాయమూర్తులందరూ తమ గదులను వదిలి బయటకు వచ్చారు. వీరంతా కోర్టు ఆవరణలోని ఆరుబయట కుర్చీల్లో కూర్చుని పరిస్థితిని గమనించారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, క్లూస్ టీమ్ కోర్టు ప్రాంగణాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి.



## అంబులెన్స్ ట్రక్కు ఢీ

ఒకే కుటుంబానికి చెందిన

## 7గురు దుర్మరణం

అస్సాం, మార్చి 23:అస్సాంలోని సోనిత్‌పూర్ జిల్లాలో అర్ధరాత్రి వేళ పెను విషా దం చోటుచేసుకుంది. జిల్లాలోని నేషన ల్ హైవే-15 పై ఒక అంబులెన్స్, ఎదు రుగా వస్తున్నట్రక్కును బలంగా ఢీ కొనడ ంతో ఒకే కుటుంబానికి చెందిన వారు సహా మొత్తం ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లోరోగి, అంబులెన్స్ డ్రైవర్ కూడా ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదం ధేకియాజులి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది.




పాకిస్థాన్‌లో చమురు

## మంటలు...

200 శాతం పెరిగిన ధరలు

**ఇస్లామాబాద్,మార్చి,23:**ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా 'హార్మూజ్ జలసంధి' మూతపడటంతో చమురు దిగుమతులునిలిచిపోయాయి. దీంతో అనేక దేశాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్‌కు పొరుగుదేశం పాకిస్థాన్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత దారుణమైన ఇంధిన సంక్షోభంలో కూరుకుపోయింది. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా 'హార్మూజ్ జలసంధి' మూతపడటంతో చమురు దిగుమతులు నిలిచిపోయాయి.

## కల్తీ ఫారం కోళ్ల మాంసం.. ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు!

# ఇంజక్షన్లతో బరువు పెంచి విక్రయిస్తున్నారా?

రామారెడ్డి, 23 మార్చి, ( ప్రజాదర్బార్ ) : రామారెడ్డి మండలంలో అధిక రేట్లు పెరిగిన ఫారం కోళ్లు కల్తీ ఫారం కోళ్లను తింటూ ప్రజలు తమ ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటున్నారు. కేవలం 40 రోజుల్లో కోళ్ల బరువు రెండు కిలోలు పెరగాలంటే, ఫామర్లు వాటికి ప్రత్యేక ఇంజక్షన్లు ఇచ్చి కృత్రిమం గా బరువు పెంచుతూ, చికెన్ సెంటర్ల ద్వారా కల్తీ మాంసాన్ని ప్రజలకు అందిస్తున్నారు. ఈ మాంసం తిని రోగాలతో బాధపడుతున్న ప్రజలు లక్షలు ఖర్చు చేసుకుంటున్నారు. జిల్లా అధికారులు, ఆరోగ్య శాఖ ఏమి చేస్తున్నారు? ఈ ఇంజక్షన్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి?ముడుపులు ఎలా అందుతున్నాయి? ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంజక్షన్లతో 'ఫాస్ట్ గ్రోత్'.. కల్తీ ఆహారం దాదాపు! ఫామర్లు కోళ్లకు ఇచ్చే ఇంజక్షన్లు ప్రధానం గా 'గ్రోత్ హార్మోన్ ఇంజెక్షన్లు' (గ్రోత్ ప్రొమోటర్స్) లేదా 'ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు' అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇవి తెలుగు రాష్ట్ర రాజధాని లోని వెట్ మెడిసిన్ షాపులు (ఉదా: ఆస్పైర్ వెట్ క్లినిక్, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ లేదా ముంబై ఇంపోర్టర్ల నుంచి) ద్వారా సరఫరా అవుతున్నాయని తెలుస్తోంది.ఈ ఇంజక్షన్లు కోళ్ల గ్రోత్‌ను వేగవంతం చేస్తాయి కానీ, మాంసంలో రసాలు (వాటర్ రిటె న్షన్) పెంచి కల్తీ చేస్తాయి.ఫలితంగా, కోళ్ళు త్వర గా పెరిగి చమ్మినట్టు కనిపించినా, మాంసం ఆరోగ్య కరం కాదు.కల్తీ ఆహారం ప్రధానంగా 'ఫ్యాటీ ఫీడ్' లేదా 'హార్మోన్ మిక్స్‌డ్ ఫీడ్' ఇది రాష్ట్రలలో పొటాటో/మేక్స్ ఫ్యాక్టరీల నుంచి ఫీడ్ సప్లయర్ల నుంచి వస్తోంది. ఒక్కో ఫామ్‌కు నెలకు 5-10 లక్షలు ఖర్చు చేసి ముడుపులు కొంటున్నారట. స్థానిక ఫామర్లు రహస్యంగా చెప్పినట్టు,ఈ ముడు పులు బ్లాక్ మార్కెట్ ద్వారా కొన్ని పట్టణ సరిహద్దులలో సర్వీస్ సెంటర్ల దగ్గర డ్రాప్ చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యానికి ముప్పు.. రోగాలు పెరుగుతు న్నాయి.ఈ కల్తీ మాంసం తిని గ్యాస్ట్రిక్ సమస్యలు, కిడ్నీ ఫెయిల్యూర్, క్యాన్సర్ వంటి రోగాలతో ప్రజ లు బాధపడుతున్నారు. జిల్లా పట్టణ గ్రామాలలో చాలా మంది చికెన్




తిన్న తర్వాత ఆసుపత్రుల్లో చేరారు. డాక్టర్లు హెచ్చరిస్తున్నారు.ఈ మాంసంలో హార్మోన్లు మానవ శరీరాన్ని దెబ్బతీస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇప్పటికే 20శాతం కేసులు ఈ కల్తీ చికెన్‌తో లింక్ అయ్యాయని సమాచారం.అధికా రులు మౌనం.. పర్సనల్ లాభాలా? జిల్లా కలెక్టర్, ఎంపీడీఓ, ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఏమి చేస్తున్నారు? ఫామ్‌లపై రైడ్‌లు లేవు, ఇంజక్షన్ సప్లయర్లను పట్టలేకపోతున్నారా? స్థానికులు ప్రజలు ఆరోపిస్తు న్నారు.అధికారులకు నెలకు లక్షలు కమీషన్ వస్తోందని. పంచాయతీ సర్పంచ్‌లు ఏమీ చెప్పు కోలేకపోతున్నారు. ఆరోగ్య మంత్రి, వైద్యులు ఈ ముప్పును తెలిసినా చర్యలు తీసుకోవడం లేదు.ప్రజల కోరిక: కోల్డ్రిఫ్ ఫామ్‌లపై మెగా రైడ్‌లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.జిల్లా అధికారు లు కోల్డ్రిఫ్ (కల్తీ) ఫామ్‌లపై మెగా రైడ్‌లు నిర్వహిం చి, స్వచ్ఛమైన ఫామ్ కోళ్లను ప్రోత్సహించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.ఫుడ్ సేఫ్టీ డిపార్ట్ మెంట్ టీమ్‌లు రంగంలోకి రావాలి. ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటే, ప్రజల ఆరోగ్యం కాపాడుకో వచ్చని అంటున్నారు. ఈ విషయంలో త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నా రు.

## కాంగ్రెస్ బడ్జెట్‌పై

# బీఆర్ఎస్ యూత్ విమర్శలు

సిరిసిల్ల టౌన్, మార్చి 23, ప్రజాదర్బార్ : పట్టణంలో బీఆర్ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నప్పటికీ పనులు మాత్రం గడప దాటడం లేదని విమర్శించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసినట్టేనని అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో స్పష్టత లేకపోగా, అదనపు గ్యారంటీలు కూడా పూర్తిగా అమలు కాని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఆ దిశగా చర్యలు తీసుకోక నిరుద్యోగ యువతను మోసం చేసిందని ఆరోపించారు. గత 27 నెలల్లో కేవలం 15 వేల ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్లు ఇచ్చిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో నిర్వహించిన పరీక్షలకు ఇప్పుడు నియామక పత్రాలు ఇచ్చి తమ ఘనతగా చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు కేటాయింపులు తగ్గించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని, గతంలో కేటా యించిన నిధులను సైతం సమర్థవంతంగా వినియోగించలేకపోయిందని విమర్శించారు. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల నిర్మాణాలు అసంపూర్తిగా మిగిలి పేదల జీవితం దెబ్బతిన్నదని తెలిపారు. రైతు భరోసా నిధుల్లో సగం మాత్రమే ఖర్చు చేసి రైతులను నిరాశపరిచిందని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధిని పక్కనపెట్టి ఫోర్త్ సిటీ పేరుతో కొత్త కలలు చూపించడం సరికాదని, నగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని




విమర్శించారు. మూసీ నది ప్రక్షాళనలో కూడా సరైన ప్రణాళిక లేకుండా పేదల ఇళ్లను కూల్చడం హేయమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం స్పష్టమైన విధానాలు అమలు చేయకుండా కేవలం ప్రకటనలకే పరిమితమవుతోందని ఆరోపించారు. అందాల పోటీల ద్వారా పెట్టుబడులు వస్తాయని చెప్పడం వాస్తవానికి దూరమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో పదేళ్లలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగిందని, కాంగ్రెస్ పాలనలో వెనకబడిందని పేర్కొన్నారు. మిగిలిన కాలంలో మూసీ ప్రాజెక్ట్, ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్‌ను సినిమా హబ్‌గా అభివృద్ధి చేసే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రారంభించిన అభివృద్ధి పనులకు మాత్రమే రిబ్బన్ కటింగ్‌లు చేసి తమ పేర్లు పెట్టుకోవడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు. మనోజ్ కుమార్, కాసర్ల మహేందర్, లింగం పల్లి మధుకర్, అదిచర్ల సాయి, , కూర శ్రీధర్, మన్సూర్, విష్ణు పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు,

# ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు

### జిల్లాలో ప్రశాంతంగా కొనసాగుతున్న 10వ తరగతి పరీక్షలు:జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ ప్రతినిధి, మార్చి 23: ( ప్రజా దర్బార్ )జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు కల్పించిన మౌలిక సదుపాయాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా పారదర్శకంగా, క్రమశిక్షణతో నిర్వహించేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించామని సూచించారు.పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, సెల్‌ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాల్లోకి అనుమతించకూడదని స్పష్టం చేశారు. అలాగే విద్యార్థులను పరీక్ష హాలులోకి అనుమతించే ముందు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు జాప్యం చేయకుండా

# పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్





మెదక్ ప్రతినిధి, మార్చి 23: ( ప్రజా దర్బార్ )సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందచేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతి మాసింగ్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తందరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికి పూర్తిగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ పట్టణ

# సుందరీకరణ పనులలో అవినీతి

### పనులలో జాప్యం పట్టించుకోని పురపాలక సంఘ అధికారులు-

### దుర్గంధాన్ని వెదజల్లుత్తున్న మోరీలు పట్టించుకోని అధికారులు

### కవ్వ వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్




హుస్నాబాద్ మార్చి 23 ప్రజాదర్బార్ హుస్నాబాద్ మున్సిపాలిటీలో ఉన్నటువంటి ఇంజనీరింగ్ శాఖ అండదండలతోనే విచ్చలవిడిగా అవినీతి నడుస్తుందని కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. సెట్ బ్యాక్ లేకుండా పరిమిషన్ లేకుండా ఇండ్ల నిర్మాణం చేపట్టిన కూడా టిపిఎస్ సంబంధించిన కార్యాలయము అధికారి స్పందించడం లేదని కాబట్టి వీటిపై కూడా పాలకవర్గం దృష్టి సారించాలని కోరారు. అభివృద్ధికి అత్యధిక నిధులు తెస్తున్న తెస్తూ హుస్నాబాద్ ను ఒక అందమైన నగరంగా తీర్చిదిద్దుతున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేకమైన దృష్టి సారిస్తూ అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మెయిన్ రోడ్ డివైడర్ల యందు చెట్లకు అక్కర రానటువంటి మట్టి పోస్తున్నారని వెంటనే పాలకవర్గం మరియు కమిషనర్ మాట్లాడి చెట్లు కు అక్కర వచ్చే మట్టిని పోయించాలని కోరారు పైరవీలతో పారిశుద్ధ్య సిబ్బంది కొన్ని ఏళ్ల నుండి అధికారులకు వత్తాసు పలుకుతూ




మున్సిపల్ కార్యాలయంలో తక్కువ సిబ్బంది పేరుతో పాతుకపోయిన వారిని వెంటనే పారిశుద్ధసిబ్బంది గా నియమించాలని కొత్త పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ కార్యాలయంలో తక్కువ సిబ్బంది ఉంటే హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ఎంతోమంది నిరుద్యోగులు ఉన్నారు అర్హతను బట్టి మంత్రి లో,కలెక్టర్ తో మాట్లాడి ఔట్సోర్సింగ్ విధానంలా తీసుకోవాలని పాలకవర్గానికి ఆయన సూచించారు. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పాలకవర్గము ఎన్ని ప్రభుత్వ భూములు ఉన్నాయో వివరాలు తెలుసుకొని కాపాడాలని విజ్ఞప్తి అభివృద్ధి చెందుతున్న హుస్నాబాద్ పట్టణానికి అత్యవసరంగా సీసీ కెమెరాలు కావాలని కాబట్టి పాలకవర్గము హుస్నాబాద్ మొత్తానికి సీసీ కెమెరాలు అమర్చే విధంగా పాలకవర్గము కృషి చేయాలని కోరడం జరుగుతుంది. సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల హుస్నాబాద్ పట్టణంలో దొంగతనాలు మరియు అసాంఘిక కార్యక్రమాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి కాబట్టి వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా మున్సిపల్ పాలకవర్గం దృష్టి సారించాలని ఆయన 'కోరారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

# ఎంప్లాయబిలిటీ స్కిల్స్ పై అవగాహన

హుస్నాబాద్, మార్చి 23 ప్రజాదర్బార్:ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ కెరీర్ గైడెన్స్ సెల్ మరియు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 23, 24, 25 తేదీలలో మూడు రోజుల కార్యశాల నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా వివిధ రకాల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం, అవి ఉద్యోగ సంపాదనకు ఉపయోగపడే విధంగా విద్యార్థులు ఏ విధంగా నేర్చుకోవాలి, అలవర్చుకోవాలి, అనే అంశాల పైన ఈ కార్యశాలలో మహేంద్ర అండ్ మహీంద్రా కంపెనీ నుండి వచ్చిన రిసోర్స్ పర్సన్ ఇందుర్తి మనోజ్ వివరిస్తారు. అలాగే వివిధ రకాల నైపుణ్యాల ను గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. 1. కమ్యూనికేషన్స్ స్కిల్స్, 2. బాడీ లాంగ్వేజ్ స్కిల్స్, 3. ప్రొఫెషనల్ స్కల్స్, 4. ఇంటర్వ్యూ స్కిల్స్, 5. పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్స్, 6. గ్రూప్ డిస్కషన్ స్కిల్స్, 7. టైం మేనేజ్మెంట్ స్కిల్స్, 8. ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, 9. స్కిల్స్ ఆన్ ఎథిక్స్ అండ్ మోరల్ వాల్యూస్, మొదలగు నైపుణ్యాలను పిల్లల్లో పెంపొందించడానికి ఈ కార్యశాల ఎంతగానో




ఉపయోగపడుతుంది. ఈనాటి ముఖ్య అతిథి అయిన ఇందుర్తి మనోజ్ ని డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ బాలరాజు, కెరీర్ గైడెన్సి సెల్ కోఆర్డినేటర్ ఆర్ కుమారస్వామి, డాక్టర్ ఇందిరా నాయనా దేవి, జి విజయ, డాక్టర్ చంద్రమౌళి, కే రాజ్యలక్ష్మి, జీ లక్ష్మి, చుక్క రమేష్, శ్రీనివాస్ అతిధిని ఘనంగా సత్కరించారు.

## పదవ తరగతి పరీక్షలను

# పకడ్బందీగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజా దర్బార్ ) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సోమవారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా కేంద్రంను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు, తదితర వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని సిద్ధంగా ఉంచి అవసరమైన విద్యార్థులకు అందజేయాలన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమ తించరాదని పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్‌తోనే కేంద్రాలకు తరలించి పరీక్ష అనంతరం పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలన్నారు. అనంతరం పలు తరగతి గదుల్లో తిరిగి విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ఎంపీ : చామల కిరణ్ కుమార్ రెడ్డి



ప్రజా దర్బార్ తిరుమలగిరి మార్చి 23 సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మున్సిపాలిటీ 1వ వార్డు, నేల్లిబండ తండా కు చెందిన పేదింటి కుటుంబమైన లిగుగులోతు లక్ష్మీ గారి భర్త (గుగులోతు అమృ(రాఘవ )అనారోగ్యశీతా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది, మరణించిన అమృ కి ఇద్దరు కుమార్తెలు మరియు ఒక కుమారుడు ఉన్నారు ఆర్థిక భారాన్ని మోయలేని ఆ నిరుపేద కుటుంబానికి నరేందర్ పవార్ ద్వారా సీఎం సహాయనిధి (జవీ=ఖీ) కోసం దరఖాస్తు లిచేసుకున్నలి వారి కుటుంబానికి లినరేందర్ పవార్ గారులి ఆ పేదరికమైన కుటుంబం కోసం ప్రత్యేక చొరవ తీసుకొని, వీ్రా. గారి దృష్టికి తీసుకెళ్లి వారికి అండగా నిలబడినారు లిభువనగిరి పార్లమెంట్ సభ్యులు(వీ్రా.) గౌ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలి గారి ప్రత్యేక చొరవతో లి3,50,000లి /- రూ, మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు ఈరోజు ఎంపీ గారూ క్యాంప్ ఆఫీసులో వారికి అందజేయడం జరిగింది.

## మాడుగుల పల్లి మండలంలో బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్




మాడుగులపల్లి /ప్రజా దర్బార్ మార్చి 23:కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని చట్ట భద్రత కల్పించాలని బిజెపి డిమాండ్ చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు ఇచ్చిన ఆరు గ్యారంటీలను విస్మరించినందున అసెంబ్లీ ముట్టడి చేయాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచంద్ర రావు పిలుపునివ్వడం జరిగింది అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ బిజెపి కార్యకర్తలు అసెంబ్లీ ముట్టడి చేస్తారని భావించిన ప్రభుత్వం ముందస్తుగా అక్రమ అరెస్టులుచేయడం జరిగింది అరెస్ట్ అయిన వారిలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గడ్డ వెంకట్ రెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ బొమ్మకంటి నరసింహ మాడుగులపల్లి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి మండల సోషల్ మీడియా కన్వీనర్ దారమల్ల నాగరాజు మాడుగుల పల్లి బూత్ అధ్యక్షులు చిలుముల శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం:బీజేపీ



గోవిందరావుపేట, మార్చి 23 (ప్రజాదర్బార్): తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు, ఇతర ఉప హామీల అమలుపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల పిలుపు మేరకు 'చలో అసెంబ్లీ' కార్యక్రమానికి గోవిందరావుపేట మండలం నుంచి వెళ్తున్నాన్న సమాచారంతో ముందస్తుగా అర్ధరాత్రి సుమారు 3 గంటల సమయంలో స్థానిక పోలీసులు అరెస్టులు చేయడాన్ని గోవిందరావుపేట మండల బీజేపీ అధ్యక్షులు మార్క సతీష్ తీవ్రంగా ఖండించారు.ప్రజా ప్రభుత్వం అంటే ప్రశ్నించే వారిని అరెస్టు చేయడమేనా? హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేస్తూ కాలం గడుపుతున్న రేవంత్ రెడ్డి సర్కార్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజా వంచనకు పాల్పడుతున్న ఈ సర్కార్ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మార్క సతీష్, తక్కళ్లపల్లి దేవేందర్ రావు, ఏనుగు రవీందర్ రెడ్డి, కొత్త సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, పసుల బాబురావు, మద్దిలేటి తేజ రాజు, వలపదాస్ రవిశంకర్, బొల్లంపల్లి మురళి తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారం తో సి ఎమ్ ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత

వెల్దండ: మర్చి 23 (ప్రజాదర్బార్ )మండల పరిధిలోని పెద్దా పూర్ గ్రామ పంచాయతీ కి చెందిన వేముల లక్ష్మయ్య కి 60000 మంజూరు అయినా 60,వేల రూపా యల కోమరిక వైష్ణవి కీ మంజూరైన 27000 వేల రూపాయలు మరియు పోచమ్మ దడ్డ తండాకు చెందిన జర్పుల నందినికి 60000 వేలు జర్పుల సంగీత కు 17000 వేల రూపాయల మంజూరైన ముఖ్య మంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం బాధితుడికి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కాసిరెడ్డి నారాయణ చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, దుబ్బాతండా శీను నాయక్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హామీలు అమలు

# చేయమంటే అరెస్టులా..?

### - ప్రభుత్వంపై బీజేపీ నేత ఆగ్రహం-మీ అరెస్టులకు బెదరం, రెట్టింపు ఉత్సాహంతో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం..



కొందుర్గు మార్చి 23(ప్రజాదర్బార్):-ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలును డిమాండ్ చేస్తే అరెస్టులకు దిగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీజేపీ కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ పార్టీ పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేపట్టడం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నమేనని విమర్శించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారెంటీల పేరుతో భారీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తరువాత వాటి అమలుపై పూర్తిగా విస్మరణ చూపుతోందని ఆరోపించారు. ప్రజల ఆశలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని, ఈ నేపథ్యంలో హామీల అమలును కోరుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేస్తున్న బీజేపీ నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు ప్రజాస్వామ్య హక్కులను అణగదొక్కడమేనని, ప్రజల సమస్యలను ప్రస్తావించే స్వరాలను అణచివేయాలనే కుట్రగా అభివర్ణించారు. హామీల అమలులో వైఫల్యం స్పష్టంగా బయటపడుతుండటంతో ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. "మమ్మల్ని అరెస్ట్ చేస్తే ఉద్యమం ఆగిపోతుందని భావిస్తే అది వారి పొరపాటు" అని చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి స్పష్టం చేశారు. అరెస్టులకు భయపడే పరిస్థితి లేదని, మరింత ఉత్సాహంతో ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసిన కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. ఇంకా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు కేవలం ఓట్ల కోసం మాత్రమేనని ఇప్పుడు ప్రజలు గ్రహిస్తున్నారని, ఈ మోసపూరిత రాజకీయాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలు రోజురోజుకు బయటపడుతున్నాయని, రానున్న రోజుల్లో ప్రజల తీర్పు కాంగ్రెస్ పార్టీకి గట్టి గుద్దుగా మారుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# యదేచ్ఛగా అక్రమ నిర్మాణం..!

## అనుమతులకు విరుద్ధంగా వాణిజ్య భవన నిర్మాణం



ఆర్మూర్ మార్చి 23: (ప్రజాదర్బార్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో నివాసిత,వాణిజ్య భవన అక్రమ నిర్మాణాలను ఇష్టానుసారంగా నిర్మించుకుంటున్నారు.భవన అనుమతుల సమయంలో తీసుకునే ప్లాన్ కు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలను యదేచ్ఛగా నిర్మాణం చేసుకుంటున్నారు.మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో కెనాల్ కు చేరువలో నివాసిత గృహానికి పర్మిషన్ తీసుకొని వాణిజ్య భవనాన్ని నిర్మిస్తున్నారు. ప్రశ్నించే వరకు చూద్దామనే ధోరణిలో నిర్మిస్తూ నిబంధనలు భవన నిర్మాణదారులు ఉల్లంఘిస్తున్నారు.అనుమతికి విరుద్ధంగా అక్రమ నిర్మాణం పనులు చక చక జరుగుతున్నాయి.అనుమతులు తీసుకున్న తర్వాత నిర్మాణాలు పరిశీలించక పోవడంతోనే అసలు సమస్యకు కారణంగా తెలుస్తుంది. నిబంధనలు ఉల్లంఘించడం,సెట్ బ్యాక్ లేకపోవడం,మెట్లు బయటకు రావడం,రోడ్డు ఆక్రమించడం వంటివి పట్టణ ప్రణాళిక విభాగానికి కనిపించడం లేదు.ఫిర్యాదులు వస్తే నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొంటున్నారు.మున్సిపల్ అధికారులు ఇకనైనా నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# ఖమ్మంలో ఘనంగా శాలివాహన జయంతి ఉత్సవాలు





ప్రజా దర్బార్ మార్చ్ 23...(ప్రతినిధి) కుమ్మర శాలివాహన ప్రజాపతి (ఖుశ్రా) ఆధ్వర్యంలో యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలు ఖమ్మం పట్టణం కొలిచలం బ్రహ్మయ్య నివాసం లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖుశ్రా నూతన అధ్యక్షుడిగా గుమ్మడిదల వెంకటనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు.శాలివాహన చక్రవర్తికి పూలమాలవేసి శాలివాహన కుల బంధువులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు,ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలువురు కుల సేవా పరులను గుర్తించి వారికి శాలివాహన సేవ పురస్కారాలను ప్రధానం చేశారు. కార్యక్రమం లో ఖుశ్రా అధ్యక్షులు మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని అందరం కలిసికట్టుగా మన భవిష్యత్తుని నిర్మించుకోవాలని రాజకీయ విద్య రంగాలలో మంచిగా రాణించాలి అని అన్నారు.ఎజీూ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాదం గారు మాట్లాడుతూ రాజకీయాలలో కూడా శాలివాహ కులబంధువులు కీలక పాత్ర పోషించాలి అని అన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ శాలివాహన జయంతి ఉత్సవాలు నిర్వహించడం సేవా పరులకి పురస్కారాలు ఇవ్వడం వారి సేవ ని గుర్తించడం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమనీ విజయానికిన ఖమ్మం జిల్లా చింతకాని గ్రామశీ పొనుగోటి లక్ష్మణ్ దగ్గరుండి అన్ని కార్యక్రమాలు చూసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పాల్గొన్న ప్రముఖుల వివరాలు మల్లెల ఉషారాణి,కొలిచలం గీత,గంగాధర వీరయ్య,దరిపల్లి వెంకటనా రాయణ,దామోదర కుమారస్వామి,బాడిశ లింగమూర్తి ,గుమ్మడిదల సుబ్బారావు,బొడ్డుపల్లి వేణు,వన్నపరుపు హరినాథ్ బాబు,కుదురుపాక నరసయ్య, కొలిచలం సామి,విలసాగరం వెంకటేశ్వర్లు,దరిపల్లి కిరణ్,పాటిబండ్ల రామకృష్ణ, పొనుగోటి లక్ష్మణ్,మల్లెల లక్ష్మీపతి, చెరుకుపల్లి ఉపేందర్,?విలసాగరం వెంకటేశ్వర్లు,?తీగుళ్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి : అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ మార్చి 23 : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం కలెక్టరేట్స మావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో కలిసి వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 52 అర్జీలను స్వీకరించారు. అందులో రెవిన్యూ శాఖ 39, డివిజనల్ పంచాయతీ 5 జిల్లా మేనేజర్ సివిల్ సప్లై, జిల్లా గ్రామీణ అభివృద్ధి, ఎంప్లాయిమెంట్, సివిల్ కోర్టు, లీగల్ సర్వీస్ అథారిటీ, జిల్లా మార్కెటింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ వన్,ఈ ఈ పంచాయతీ రాజ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి,జిల్లా నాగిరెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి



యాదాద్రి భువనగిరి ప్రజాదర్బార్ మార్చి 23 : పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పరీక్షా కేంద్రంలో నిర్వహణ ఏర్పాట్లు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు తదితర అంశాల గురించి అడిగి తెలుసున్నారు. పరీక్ష పూర్తయిన తర్వాత పోలీస్ బందోబస్తుతో పరీక్ష పేపర్లను జాగ్రత్తగా తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మాలధారణ.



దండేపల్లి, మార్చి 23 (ప్రజా దర్బార్) : దండేపల్లి మండలం గూడెం గోదావరి నది తీరాన గల శ్రీ భక్తంజనేయ స్వామి ఆలయంలో సూమారుగా 500 మంది భక్తులు హనుమాన్ మాలధారణ వేసుకున్నారు. ముందుగా ఆలయంలో భక్తులు స్వామివారికి ప్రత్యేకపూజలు చేయగా ఆలయ వ్యవస్థాపక పూజారి హరీష్ భక్తులకు హనుమాన్ మాలధారణ చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ మాల ధారణ విశిష్టత, పూజ విధానం భక్తులకు వివరించారు.ఫోటో రైటప్ : మాల ధారణ వేసుకున్న స్వాములు.

## సర్పంచ్ బాబురావు కు నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్...

కారేపల్లి,ప్రజాదర్బార్ మా ర్చ్ 23 సింగరేణి మండలం లోని పాతకమలపురం గ్రామ సర్పంచ్ తేజవత్ బాబురావు ఇటీవల గుండెపోటుతో మరణించారు. వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సోమవారం వారి గృహానికి వెళ్లి మృతి చెందిన సర్పంచ్ బాబూరావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆదేగ్రామానికి చెందిన కట్ల ఫకీరయ్య భార్య కట్ల భద్రమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబ సభ్యులు, వారి కుమారుడు కట్ల తిరుపతయ్య లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట ఎంపీటీసీ సంఘం మండల మాజీ అధ్యక్షుడు ధరవత్ పాండ్య నాయక్, మాజీ మండల రైతుబంధు కన్వీనర్ గుగులోత్ శ్రీను, ఇల్లందు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, స్థానిక నాయకులు కొత్త తిరుపతయ్య, కాటన్నీ రామారావు, తోటకూరి తిరుపతయ్య, తోటకూరి వెంకటేశ్వర్లు, కొర్ర నాగేశ్వరరావు, తేజవత్ కిషన్, పాతకమల పురం యూత్ అధ్యక్షుడు భూక్య నందు, భూక్య రవి, శ్రావణ్, జంలా, రాజేష్, కోటి, వెంకట్, గిరిజన నాయకుడు భూక్య రాంకిషోర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా పశుసంవర్ధక అధికారి.

నడిగూడెం ప్రజా దర్బార్ న్యూస్; తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక అధికారి శ్రీనివాస్ నడిగూడెం మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఆకస్మిక తనిఖీచేశారు. పశు పోషకులు నట్టల మందు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నట్టల మందు వేయడం వల్ల పశువుల పాల ఉత్పత్తి పెరిగి, పశువుల ఆరోగ్యంగా ఉంటాయని, సీజనల్ వ్యాధుల నుండి కాపాడుకోవచ్చని తెలిపారు. గ్రామానికి చెందిన 11 మంది పశుపోషకులు తమ పశువులకు నట్టల మందు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ అఖిల, సిరిపురం పశు వైద్యాధికారి రవికుమార్, పశు వైద్య సిబ్బంది కర్ణాకర్ రెడ్డి, గోవర్ధన్, నాగేశ్వరరావు, మహేష్, రవణమ్మ ,తేజ, పశుపోషకులు పాల్గొన్నారు



# ఈ బడ్జెట్ ఒక అంకెల గారడి

## ముఖ్యమంత్రి,స్పీకర్ జిల్లాకు ప్రత్యేక నిధులు తేవాలి

### బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కుమ్మరిపల్లి గోపాల్ ముదిరాజ్



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి23(ప్రజాదర్బార్) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ తో తెలంగాణ ప్రజలకు ఒరిగేది ఏమి లేదని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కుమ్మరిపల్లి గోపాల్ ముదిరాజ్ అన్నారు.గత 3 రోజుల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశ పెట్టింది. దీని పై సోమవారం వికారాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత ఒకలా వ్యవహరిస్తుందన్నారు.ఆరు గ్యారంటీల పేరిట ప్రజల ఓట్లను దండుకొని ఇప్పుడు మోసం చేసిందన్నారు. 6 గ్యారంటీలను ప్రజలకు బాండ్ల ద్వారా పంచి అమలు మాత్రం మర్చిపోయిందన్నారు.ఇందులో మొదటిది మహాలక్ష్మి పథకం అని పెట్టి ప్రతి మహిళలకు రూ.2500 ఇస్తామని ఇప్పటికి ఇవ్వకుండా మోసం చేశారన్నారు.గృహ జ్యోతి పథకం అమలు పరిచిన ఈ పథకం పై బడ్జెట్ లో స్పష్టత లేదని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు అంటూ పేదలకు ఇస్తూనే వాటిపై ఆంక్షలు పెట్టి ఇప్పుడు అర్హులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు.అలాగే యువకులకు యువ వికాసం పెట్టి యువతకు ఉద్యోగాలు ఈ బడ్జెట్ లో ఆ ఊసు లేదని మండిపడ్డారు.చేయూత అని పెట్టి పింఛన్ ను డబుల్ చేస్తామని చెప్పి ఇప్పటికి ఆ విషయం ప్రభుత్వానికి గుర్తు రావడం లేదని అన్నారు.ఈ ఆరు గ్యారంటీలతో పాటు 420 హామీలు ఇచ్చి వాటిని ఈ బడ్జెట్ లో చేర్చకపోవడం దారుణమని అన్నారు.దీనితో పాటు వికారాబాద్ జిల్లాకు ఈ బడ్జెట్ లో ఎం లాభం చేశారని అడిగారు. జిల్లాకు చేసిందంతా గత ముఖ్యమంత్రి కేసీఆర్,మాజీ ఎమ్మెల్యే ఆనంద్ మాత్రమే అని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లాకు ప్రత్యేక నిధులు తేవడం లేదని,వికారాబాద్ ప్రజలు ఒక సారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.తాము ఎప్పుడు ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ మున్సిపల్ లోని రోడ్లు అభివృద్ధికి ఫండ్ పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేణుగోపాల్,నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి,సుభాన్ రెడ్డి,మల్లికార్జున్, నవీన్ తదితరులు ఉన్నారు.

# రసాయన శాస్త్రంలో ఎస్.ఆర్.జ్యేష్ఠకుమార్ కు పీహెచ్.డీ.



పటాన్ చెరు, మార్చి 23, (ప్రజాదర్బార్): హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.ఆర్.జితేష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైఫనేటెడ్ విశ్లేషణాత్మక పద్ధతులు, క్యూబీడీ వినియోగించి కోలెసెవెలామ్ హెచ్సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్ లలో కొత్త మలినాల నిర్ధారణ, ధ్రువీకరణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయా న్ని వెల్లడించారు. ఈ పరిశోధన వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నియంత్రణలకు అనుగుణమైన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వెల్లడించారు. ఈ అధ్యయనం, ఉత్పరివర్తన ప్రమాదాలకు సంబంధించిన కీలకమైన భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరిస్తూ, ముఖ్యమైన ఫార్మాస్యూటికల్ మందులలోని నూతన, జన్యువిషపూరిత మలినాలను గుర్తించి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి HPLC-MS/MS, LC-MS, and GC-MS వంటి అధునాతన సాంకేతిక పద్ధతులతో పాటు, ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), రూపకల్పన ద్వారా నాణ్యత (క్యూబీడీ) సూత్రాలను ఉపయోగిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, సంక్లిష్ట ఔషధ పదార్థాలలో మలినాల నిర్ధారణ కోసం పటిష్టమైన, ధ్రువీకరించిన పరిష్కారాలను అందిస్తూ, ఔషధ నాణ్యత, భద్రతకు గణనీయంగా దోహదపడుతుం దన్నారు. డాక్టర్ జితేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు బీమా పథకాలు వరం: మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య



సిరిసిల్ల, మార్చి 23, ప్రజాదర్బార్ ప్రతినిధి : వెంకంపేట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కోనరావుపేట మాజీ ఎంపీపీ, ప్రముఖ సామాజిక రాజకీయవేత్త ఎదురుగట్ల చంద్రయ్య ప్రధానమంత్రి సురక్షిత బీమా యోజన (పీఎంఎస్బివై), ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా పథకం (పీఎంజేజేబివై) దరఖాస్తు ఫారాలను ఆవిష్కరించి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో ఎక్కువ ఆర్థిక భద్రత కల్పించే ఈ బీమా పథకాలు నిరుపేద కుటుంబాలకు అత్యంత ఉపయోగకరమని అన్నారు. కుటుంబ యజమానికి ప్రమాదం సంభవించినా లేదా మరణించినా, కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించే విధంగా ఈ పథకాలు రూపుదిద్దుకున్నాయని తెలిపారు. బ్యాంకు ఖాతాల ద్వారా నేరుగా అమలవుతున్న ఈ సామాజిక భద్రతా పథకాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.అంబాల మల్లేశం, వేముల మార్కండేయులు, కల్లూరి శంకర్ తదితర ప్రముఖులతో పాటు వెంకంపేట గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమకొండ నుంచి హుస్నాబాద్ కి రాత్రి వేళలో బస్సు లేక ప్రయాణికుల ఇబ్బందులు..!

### హనుమకొండ -- హుస్నాబాద్ రాత్రి బస్సు మంత్రి హామీ ఏమైనట్టు..? - పచ్చిమట్ల రవీందర్ గౌడ్ -బి ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జి



హుస్నాబాద్ మార్చి 23 ప్రజాదర్బార్ హనుమకొండ నుండి హుస్నాబాద్ పట్టణానికి రాత్రి 7:40 నిమిషాలతర్వాత బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఎస్ పి హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి రైలు ద్వారా వచ్చే ప్రయాణికులు, అలాగే వివిధ పనుల నిమిత్తం వరంగల్, హనుమకొండ, ఖమ్మం ప్రాంతాలకు వెళ్లి తిరిగి హుస్నాబాద్ చేరుకోవాల్సిన వారు రాత్రి బస్సులు లేకపోవడంతో లాడ్జిలలో అధిక ఖర్చుతో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో హనుమకొండ నుండి రాత్రి 9 గంటలకు చివరి బస్సు ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. ఈ సమస్యను గతంలో మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. ఇటీవల హుస్నాబాద్ డిపో నుండి అదిలాబాద్‌కు నడుపుతున్న మూడు కొత్త బస్సులు హనుమకొండ మార్గంలో వెళున్నాయని, అవి కరీంనగర్ మార్గంలో నడిపితే ప్రయాణికులకు మరింత సౌకర్యంగా ఉంటుందని సూచించారు. ప్రస్తుతం బస్సుల సమయసారిణి సరిగా లేకపోవడంతో కొన్నిసార్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే రెండు మూడు బస్సులు వెళ్లడం జరుగుతోందని, కనీసం అరగంటకు ఒక బస్సు ఉండేలా సమయపాలన పాటించాలని కోరారు. అదేవిధంగా హుస్నాబాద్ డిపో నుండి తిరుపతి, భద్రాచలం, శ్రీశైలం వంటి పుణ్యక్షేత్రాలకు నేరుగా బస్సులు నడపాలని స్థానిక ప్రజలు కోరుతున్నారని తెలిపారు. హుస్నాబాద్ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని బిఎస్పీ పక్షాన డిమాండ్ చేసారు.

# మాయమాటలతో తెలంగాణ ప్రజలను మోసంచేయలేరు

### -ఆరుగ్యారెంటీలు ఇచ్చేదాక వెంటాడుతాం..
### -రేవంతుకి ఇక చుక్కలే..బిజెపి నేత పర్శ సమ్మయ్య..







జిల్లాప్రతినిధి పెద్దపల్లి, మార్చి23(ప్రజాదర్బార్): మాయమాటలతో తెలంగాణా ప్రజలను మోసంచేయాలని చూస్తే ఊరుకోబోమని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు పర్శ సమ్మయ్య కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల అమలుకోసం బిజెపి ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం హైద్రాబాద్ వెళ్తున్న బిజెపి నాయకుల అరెస్టు చేసి పెద్దపల్లి రూరల్ పోలీసు స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ, దొంగ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఆచరణ సాధ్యంకాని పథకాలు పెట్టడం, వాటిని గాలికి వదిలివేయడం కాంగ్రెస్ పార్టీకి వెన్నతోపెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్ళు గడుస్తున్నా అటు రైతాంగానికి, ఇటు సబ్బండవర్గాలకు ఒరిగిందేమీలేదని మండిపడ్డారు. మరోవైపు మత రాజకీయాలను ప్రోత్సహిస్తూ ఒకే వర్గానికి ప్రభుత్వ నిధులను దారాదత్తం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హైద్రాబాదులో మజ్లిస్ పార్టీ ఆడుగులకు మడుగులు వత్తుతూ హిందువుల పట్ల వివక్ష చూపుతోందని ఆక్షేపించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ ఆటలు సాగనివ్వమని, ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెప్తామని సమ్మయ్య స్పష్టం చేశారు. అక్రమ అరెస్టులకు బిజెపి కార్యకర్తలు భయపడరని, త్యాగాలు ఉద్యమాలు కొత్తేమీ కాదన్నారు. అరెస్టయిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల రమేష్, ఉప సర్పంచ్ అట్ల కుమార్, సీనియర్ జిల్లా నాయకులు ఒడ్నాల లక్ష్మయ్య, పయ్యావుల శ్రీనివాస్, నాంసాని తిరుపతి, నాంసాని రాములు, పెగడ మల్లేష్ తదితరులు ఉన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.లక్షలకోట్ల ప్రజాధనాన్ని దోచుకున్న కాంగ్రెస్ పార్టీ మరోసారి తెలంగాణా సొమ్మును అధిష్టానానికి పంపిస్తోందని బిజెపి నాయకులు ఆరోపించారు. అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిజెపి నేతలను అరెస్టు చేసి పెద్దపల్లి పోలీసు స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను ఎప్పుడు అమలు పరుస్తారో చెప్పలేని దీనావస్థలో కాంగ్రెస్ పార్టీ ఉందని చమత్కరించారు. అరెస్టు అయిన వారిలో సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, శివంగారి సతీష్, పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు పెంజర్ల రాకేష్, పోల్సాని సంపత్ రావు, వల్లే తిరుపతి, దూలం సతీష్ ఉన్నారు.

# అశ్వారావుపేటలో శ్రీరామ భక్తులకు ఆతిథ్యం

### - భద్రాచలం వైపు కోటి తలంబ్రాలను తీసుకెళ్లుతున్న వేలాది మంది భక్తులు - ఉచితంగా మందులు పంపిణీ చేసిన మెడికల్ అసోసియేషన్






అశ్వారావుపేట, మార్చి 23 ప్రజా దర్బార్:శ్రీరామనవమి వేడుకల సందర్భంగా భద్రాచలం పుణ్యక్షేత్రానికి కోటి తలంబ్రాలను కాలినడకన తీసుకెళ్తున్న భక్తులకు అశ్వారావుపేటలో శ్రీరామ సమితి ఆధ్వర్యంలో సోమవారం భక్తులకు స్వాగతం పలుకుతూ స్థానిక శ్రీరామ భక్తులు యాత్రికుల కోసం మజ్జిగతో పాటు అల్పాహారం ఏర్పాటు చేసి తమ భక్తి భావాన్న చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు సుదీర ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు ఈ పవిత్ర యాత్రలో పాల్గొంటున్నారు. భక్తులు కోటి తలంబ్రాలను తీసుకుని పాదయాత్రగా భద్రాచలానికి చేరుకుని, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న ఒక గొప్ప విశేషం. కాలినడకన జరుగుతున్న ఈ యాత్రకు ప్రతి సంవత్సరం భక్తుల సంఖ్య పెరుగుతూ ఉండటం గమనార్హం. స్థానికంగా ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలోఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మజ్జిగ పంపిణీ చేయడం భక్తులకు ఎంతో ఉపశమనం కలిగించింది. అల్పాహారంలో రవ్వ ఉప్మా వడ్డించటం వారి ఆకలని తీర్చడంలో సహాయపడింది. పాలతో చేసిన సేమియాను భక్తులకు అందించారు. అశ్వారావుపేట మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా భక్తులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు.దాతల సహాయ సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేసామని నిర్వాహకులు తెలియపరిచారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, భక్తులకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. శ్రీరామ భక్తుల కాలినడక యాత్ర అశ్వారావుపేటను దాటి భద్రాచలం వైపు సుమారు 90 కిలోమీటర్లు కొనసాగుతోంది. శ్రీరామ భక్తులు జై శ్రీరామ్ జై శ్రీరామ్ అంటూ శ్రీరామ గీతాలాపనలతో ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది.

# స్కాలర్షిప్స్ విద్యార్థులకు భిక్ష కాదు,విద్యార్థుల హక్కు. కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు.



ప్రజాదర్బార్, కరీంనగర్ : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్– కరీంనగర్ జిల్లా కేంద్రంలో పెండింగ్ లో ఉన్న 9,500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కరీంనగర్ లోని బొమ్మకల్ బైపాస్ రోడ్ లో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులతో కలిసి రాస్తారోక్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న విద్యార్థులకు స్కాలర్షిప్ ఇవ్వకపోవడం సిగ్గుచేటని అని అన్నారు, విద్యాశాఖ లో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి కనీసం 15%శాతం బడ్జెట్ కేటాయించకుండా విద్యారంగాన్ని నాశనం చేసే కుట్ర చేస్తున్నా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యా కమీషన్ నివేదికను తిరస్కరించాలని, పెంచిన ఇంజనీరింగ్ ఫార్మా కళాశాలలో ఫీజుల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలనీ విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి లేకపోవడంతో విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. వెంటనే విద్యాశాఖమంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ నందు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి, నగర కార్యదర్శి యోగేష్, శివ, ఆకాష్, అజయ్, యశ్వంత్, కాఫీ, నాగరాజ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
Tuesday, March,24, 2026

# సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతి వేడుకలు




ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి, 23, భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హోటల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించరు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పసుల అంజయ్య మాట్లాడుతూ మార్చి 23 షహీద్ భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖదేవ్ లు తమ ప్రాణాలను దేశం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా తృణ ప్రాయంగా అర్పించిన రోజు అంతరాలు, వివక్షతలు ,శ్రమ దోపిడీ లేని సమ సమాజం కావాలని పోరాడి ఒరికొయ్యలకు ఊయల లూగిన విప్లవ వీర కిశోరాలు ,నిజమైన దేశభక్తులు భగత్ సింగ్, రాజ్ గురు , సుఖదేవ్ లు మనకు దూరమైన రోజు. మతం అనేది మనిషి బలహీనతకు సంకేతం అని, మనుషులను విడదీసే వ్యవస్థను భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారనీ నిజమైన స్వాతంత్ర్యం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్ళిపోవడం కాదు, సామాన్యులు కార్మికులు, రైతులు ప్రతి ఒక్కరూ దోపిడీ రహిత సమాజంలో జీవించడమే భగత్ సింగ్ ఆశయమని వారి ఆశయాల కొనసాగింపులో ప్రజలను దోపిడీ చేస్తున్న. కార్పొరేట్ శక్తులకు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడడమే భగత్ సింగ్ సుఖదేవ్ రాజ్ గురువులకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవదానం గోపి తిమ్మప్ప ఆంజనేయులు దుర్గా నాయక్ మల్లారెడ్డి సాధులు. తదితరులు పాల్గొన్నారు,

# 25న ఆజ్ యాత్రికలకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు టీకాలు జిల్లా ఆజ్ సొసైటీ అధ్యక్షులు షేకు ఫరీద్ అహ్మద్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజా దర్బార్ )నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆసుపత్రిలో ఈనెల 25వ తేదీన నాగర్ కర్నూల్ జిల్లా నుంచి. నాగర్ కర్నూల్ కొల్లాపూర్ కల్వకుర్తి అచ్చంపేట ప్రాంతాల నుంచి హజ్ యాత్రకు వెళుతున్న వారికి వైద్య పరీక్షలతో పాటు టీకాలు వేయనున్నట్లు జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షుడు షేఖ్ ఫరీద్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర సొసైటీ, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యుల సారథ్యంలో ఈ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ ఓరుగంటి శ్రీనివాసులు, డాక్టర్ సురేష్ బాబు, జిల్లా ఇమ్యునైజేషన్ (వ్యాక్సిన్) డాక్టర్ రవికుమార్ నాయక్ డిఎంహెచ్ఓ వీరి పర్యవేక్షణలో వైద్య పరీక్షలు టీకాల నిర్వహణ ఉంటుందని ఆయన తెలిపారు. టీకాలు వైద్య పరీక్షలకు వచ్చే హజ్ యాత్రికులు పాస్పోర్ట్ కాపీ, కవర్ నెంబర్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్ ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, గతంలో చేయించుకున్న వైద్య పరీక్షల రిపోర్టు తీసుకొని రావాలని షేక్ ఫరీద్ అహ్మద్ తెలిపారు. ఇతర వివరాల కోసం 9154561788 మరియు 9912873342,9052542716 ఈ మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

# టిపిసిసి ఓబీసీ విభాగం చైర్మన్ గా షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ నియామకం



రంగారెడ్డి 23 మార్చి (ప్రజాదర్బార్):– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ టిపిసిసి ఓబీసీ విభాగం చైర్మన్ గా నియమితులు కావడం పట్ల నందిగామ మండల వ్యాప్తంగా ఆనందోత్సవాలు వెల్లివిరుస్తున్నాయి. నిత్య కృషీవలుడు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ టిపిసిసి ఓబిసి విభాగం చైర్మన్ గా ఎంపికైన సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తోపాటు టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లను హైదరాబాద్ గాంధీ భవన్ లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ ఏం శివ శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పని చేస్తున్న ఎమ్మెల్యే శంకర్ ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ గా సేవలందిస్తూనే టిపిసిసి ఓబిసి విభాగం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం గర్వకారణం అన్నారు. రాజకీయాల్లో అజాతశత్రువుగా ఆయన నాయకత్వం, సేవా తపన, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు.

# ప్రజల అవసరాలే ధ్యేయంగా అభివృద్ధి పనులు

## - మున్సిపల్ చైర్మన్ చిన్నపాపాని కుమార్ గౌడ్



జిన్నారం(గుమ్మడిదల), మార్చి 23 (ప్రజాదర్బార్): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో సీఆర్ఆర్ గ్రాంట్ 2023–24 కింద సుమారు రూ.25 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 15వ వార్డు కౌన్సిలర్ పొన్నాల ప్రమీల ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటిస్తూ, నాణ్యమైన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిలర్ పొన్నాల ప్రమీల మాట్లాడుతూ వార్డులోని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అభి శెట్టి రాజశేఖర్, గోకర్ నిర్మల, మేడిపల్లి మురళి, బెంబడి సంజీవరెడ్డి, మూడు చింతల నరేందర్ రెడ్డి, కత్తుల రమేష్, సద్ది జైపాల్ రెడ్డి, సురభి కుమార్ గౌడ్, నర్సంపల్లి రాజారెడ్డి, బ్యాగరి లక్ష్మీ, గద్దె విజయ లక్ష్మి, చక్రపాణి, వివిధ పార్టీల నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, పుట్ట నర్సింగ్ రావు, వెంకట్రాం రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, తుపాకుల రాజు, హుస్సేన్, మంద భాస్కర్ రెడ్డి, చప్పటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి..! దండి లక్ష్మి, కొమురయ్య ,మున్సిపల్ చైర్మన్ హుస్నాబాద్



హుస్నాబాద్ మార్చి 23ప్రజా దర్బార్: హుస్నాబాద్ పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదో వార్డు హనుమాన్ నగర్ లో పురపాలక సంఘ చైర్పర్సన్ దండి లక్ష్మికొమురయ్య ఆధ్వర్యంలో చెత్త విభజనపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ వ్యక్తిగత శుభ్రత తో పాటు పట్టణ పరిశుభ్రత ను కాపాడాలని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని, చెత్తను వేరుచేసి పురపాలక సంఘ వాహనానికి అందించాలని, నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పొడి చెత్తను రీసైక్లింగ్ సెంటర్ కు, తడి చెత్త తో ఎరువు తయారు చేసుకొని మొక్కలకు వాడుకోవచ్చని, పురపాలక సంఘ ఆధ్వర్యంలో తయారుచేసిన సేంద్రియ ఎరువును వార్డ్ ప్రజలకు చూపించి పంపిణీ చేయడం జరిగింది. వైస్ చైర్ పర్సన్ చిత్తారి పద్మ , కౌన్సిలర్స్ బొలిశెట్టి రాజు, పిల్లి తిరుపతి , పర్యావరణ అధికారి రవికుమార్,వార్డ్ ఆర్ పి వాణి శ్రీ, అంగన్వాడీ టీచర్ తిరుమల,బసిల్ ఫౌండేషన్ సూపర్వైజర్ నవీన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# హోరాహోరీ పోరాటాల మధ్య ముగిసిన వాలీబాల్ టోర్నీ

## - విజేతగా చిన్నబోక్కిప్రసాద్ టీమ్- రన్నరప్‌గా ఫిరంగి భూపాల్ జట్టు- బైరంపల్లిలో క్రీడా వేడుక... సీజన్-1 విజయవంతం



కొందుర్గు మార్చి 23(ప్రజాదర్బార్):–గ్రామీణ క్రీడా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచేలా కొందుర్గు మండలం బైరంపల్లి గ్రామంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సీజన్–1 అట్టహాసంగా ముగిసింది. యువతలో క్రీడాస్ఫూర్తి, ఐక్యత, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ పోటీలు గ్రామ ప్రజలను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ప్రారంభం నుండి ఫైనల్ వరకు ప్రతి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతూ ప్రేక్షకులను కట్టిపడేసింది. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన జట్లలో చిన్న బొక్కి ప్రసాద్ టీమ్ అత్యుత్తమ ప్రదర్శనతో విజేతగా నిలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్ పోటీలో హోరాహోరీగా పోరాడిన ఫిరంగి భూపాల్ టీమ్ రన్నర్‌గా నిలిచి క్రీడాభిమానుల ప్రశంసలు అందుకుంది. ఇరు జట్ల ఆట తీరు ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. ఈ క్రీడా మహోత్సవానికి గ్రామంలోని ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, క్రీడా అభిమానం కలిగిన ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులకు ఉత్సాహం నింపారు. 4వ వార్డు సభ్యులు బిర్ల రాణికృష్ణ, క్రీడల పట్ల తనకున్న ఆసక్తిని వ్యక్తం చేస్తూ యువత మరింతగా క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. 5వ వార్డు సభ్యులు సి.బి. నవనీతకృష్ణయ్య క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడతాయని తన ప్రసంగంలో పేర్కొన్నారు. 6వ వార్డు సభ్యులు యం.డి. జహంగీర్ గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని సూచించారు. అలాగే 7వ వార్డు సభ్యులు కందివనం రమేష్ గ్రామ స్థాయిలో క్రీడా అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మాజీ వార్డు సభ్యులు బోడ మల్లేష్ గతంలో చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ యువతను ప్రోత్సహించారు. రేషన్ డీలర్ శ్రీ సి.హెచ్. సిద్ధు సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన చిన్న కుర్వ చిన్నమయ్య, పెద్ద కుర్వ గణేష్, ఎర్ర గౌరి శంకర్, గడ్డమీద పోచయ్య, నాగులపల్లి సత్యం, ఇ. పోచయ్య, కావలి యాదయ్య తదితరులు క్రీడాకారులను అభినందిస్తూ, గ్రామంలో క్రీడలకు మరింత ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్ విజయవంతానికి నిర్వాహక కమిటీ అహర్నిశలు కృషి చేసింది. సి.బి. శ్రీకాంత్, బిర్ల మల్లేశ్, కేశవగూడం మల్లేశ్, కందివనం యాదయ్య, చిన్న బొక్కి ప్రసాద్, సి.బి. భాస్కర్, సి.బి. అరుణ్ కుమార్, సి.హెచ్. రవీందర్, సి.బి. సంజీవ్ కుమార్, ఎ. రమేష్, ఫిరంగి భూపాల్ తదితరులు సమన్వయంతో పనిచేసి ప్రతి అంశాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. క్రీడాకారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు. గ్రామ క్రీడా చరిత్రలో ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచిన ఈ వాలీబాల్ టోర్నమెంట్, భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం పెంపొందుతుందని, ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు.

# స్థానిక శివాలయంలో గోపూజ అన్నదానం ప్రధాన అర్చకులకు ఘన సన్మానం



మేళ్లచెరువు మార్చి 23 ప్రజా దర్బార్ మేళ్లచెరువు మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా చెప్పుకునే శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు, శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు సోమవారం పర్వదినము సందర్భముగా తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం శంభులింగేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు కొంకపాక విష్ణువర్ధన్ శర్మకు తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక ‘ఉగాది పురస్కారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా ఈ పురస్కారం ప్రదానం చేశారు. దేవస్థానంలో ఆచారాలు, సంప్రదాయాలను పరిరక్షిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సేవలను అందిస్తున్నందుకు గాను ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయన సేవలు దేవాలయ అభివృద్ధికి విశేషంగా దోహదపడ్డాయని ప్రశంసించారు అర్చకులను సన్మానించిన కార్యక్రమంలో సర్పంచ్ బచ్చు పద్మావతి శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకునూరి భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరగల రామకృష్ణారెడ్డి గజ్జల శంకర్ రెడ్డి ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగేల్ల శంబిరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ పెండ్లి లచ్చయ్య ఆలయ అర్చకులు శివ ధనంజయ శర్మ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అసెంబ్లీ ముట్టడిలో ..బిజెపి నాయకులు అరెస్ట్ ..



రాజోలి మార్చి 23 (ప్రజా దర్బార్ ): మోస పూరిత హామీలు ఇచ్చి గద్దె నెక్కిన రేవంత్ సర్కార్.. అసెంబ్లీ ముట్టడి కార్యక్ర మానికి ,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశాల మేరకు.. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు వెళ్తున్న సందర్భంగా.. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అరెస్టు చేపించడం సిగ్గుచేటు . అవినీతి అరాచక కమిషన్ల పాలన నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసేందుకు అసెంబ్లీ ముట్టడి.. కార్యక్రమంలో అలంపూర్ నియోజకవర్గ మండల కేంద్రమైన రాజోలి బిజెపి నాయకులు సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న క్రమంలో పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మోసపూరిత వాగ్దానా లతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ .. రాష్ట్ర ప్రజలకు ఏ ఒక్కటి పథకం కూడా పూర్తి చేయలేదు .సోయి తప్పి పేదల ఉసురు పోసుకుంటున్నా రేవంత్ సర్కార్ మెడలు వంచుతాం. తెలంగాణ యావత్ ప్రజానీకాన్నీ మోసం చేసి గద్దెనెక్కి ఒక హామీ కూడా నెరవేర్చకుండగా మోసాలకు గురి చేస్తున్న రేవంత్ సర్కార్ ముందస్తు అరెస్టు చేపించడం దురదృష్టకరమని ,అలాగే ఈ ఉద్యమాలు ఆపలేరుఅని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అధికార దిశగా పోరాటం కొనసాగుతూనే ఉంటాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో..రాజోలి మండల అధ్యక్షుడు కనికే శశికుమార్, ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, ఉపాధ్యక్షుడు కొంకతి రాము, కోశాధికారి రాజేష్, సీనియర్ నాయకులు ఈసీ ఆంజనే యులు, గట్టు రాము, తదితరులు ఉన్నారు.

# హామీలు అమలు చేయమంటే అరెస్టులా.. బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి.



కొత్తూరు, మార్చి 23 (ప్రజా దర్బార్): బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిన అసెంబ్లీ ముట్టడిని అడ్డుకునేందుకు ముందస్తు అరెస్టులకు దిగిన రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని బిజెపి కొత్తూరు మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో మోసపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలును విస్మరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే బిజెపి నాయకులను అరెస్ట్ చేయడం హేయమైన చర్య అని అన్నారు. మోసం ఎక్కువ కాలం నిలువదని, కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో రంగారెడ్డి జిల్లా కోశాధికారి అముడపురం నర్సింహా గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బావండ్ల మాణిక్యం,మున్సిపాలిటీ జనరల్ సెక్రటరీ కోస్గి మల్లేష్, సీనియర్ నాయకులు చంద్ర మౌళి, కొత్తూరు రూరల్ ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి, కొషాదికారి రఘు గుప్తా,బూత్ అధ్యక్షులు సందీప్ సింగ్ లను అరెస్ట్ చేసి స్వంత పూచికత్తు పై పోలీసులు విడుదల చేశారు.

## దేశానికి దిక్సూచి అంబేద్కర్...
## కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి



ప్రజాదర్బార్ ఇంద్రవెల్లి మార్చి23: అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని రచించి దేశ ప్రజల తలరాతలు మార్చిన గొప్ప వైతాళికుడు బిఆర్ అంబేద్కర్ అని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని క్యాతనపల్లిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఇంద్రవెల్లి మండల అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ సభ్యులతో కలసి రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.సబ్బండ వర్గాల అభ్యున్నతికి పాటు పడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.వచ్చే నెల 14 తేదీన ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల కేంద్రంలో జరిగే జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.రాష్ట్ర నలుమూలల నుండి మేధావులు, కార్మికులు, కర్షకులు,విద్యార్థులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే జితేందర్,గౌరవ అధ్యక్షుడు కాంబ్లే మనోజ్, ప్రధాన కార్యదర్శి కాంబ్లే మారుతి,భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, పెద్దలు కాంబ్లే ఉత్తం సావంత్ లహుదాస్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బోథ్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం..

బోథ్,ప్రజాదర్బార్, మార్చ్, 23 : బోథ్ మండల ప్రజల దీర్ఘకాలిక అవసరమైన ఫైర్ స్టేషన్‌ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం ప్రజా పాలనకు, పారదర్శక పరిపాలనకు నిలువుటద్దం. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు అత్యవసరమైన ఈ సదుపాయం ఇప్పటికైనా అందుబాటులోకి రావడం పట్ల బోథ్ మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ కీలక అంశాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం తీవ్రంగా ఖండించదగిన విషయం. ఫైర్ స్టేషన్ కోసం ప్రజలు, ప్రజా ప్రతినిధులు చేసిన న్యాయమైన డిమాండ్లకు స్పందించకుండా, ఉద్యమాలు చేసిన వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. అధికార మదంతో ప్రజల స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నం చేయడం అప్పటి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనం. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం వాటిని పట్టించుకోకుండా నిరసనలు అణచివేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని కోల్పోయింది. బోథ్ మండల ప్రజలు అగ్నిప్రమాదాల సమయంలో ఎదుర్కొన్న ఇబ్బందులు, ప్రమాదాలు---అల్ తెస్ క్లీర్లీ రిఫలెక్ట్ ద ఫెయిల్యూర్ అఫ్ ద ప్రీవియస్ అడ్మినిస్ట్రేషన్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యలను పరిష్కరించే దిశగా తీసుకుంటున్న చర్యలు అభినందనీయం. ఇది కేవలం ఒక ఫైర్ స్టేషన్ మంజూరు మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు ఇచ్చిన గౌరవం కూడా. ఇకపై కూడా బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కేవలం ప్రజా పాలనతోనే సాధ్యం అన్నారు.ఇందులో షేక్ షాకీర్,వార్డు సభ్యులు, బోథ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నకిలీ ఔషధాల మాయాజాలం
# ప్రాణాలను పణంగా పెడుతున్న మౌన విపత్తు

--ఔషధం జీవరక్షకమే... కానీ అవగాహన లేకపోతే అదే ప్రాణాంతకమవుతుంది
--విచ్చల విడిగా ఔషద క్రయ విక్రయాలు--హోల్ సెల్ డీలర్ల పై కరువైన తనిఖీలు
--డాక్టర్ చిట్టి లేకుండా మందులు విక్రయం
--ప్రతి మందుల దుకాణంలో ఫార్మాసిస్టు లేకుండా దుకాణం లు నిర్వహణ







జగిత్యాల, మార్చి 23,(ప్రజాదర్బార్) ఔషధం జీవరక్షకమే... కానీ అవగాహన లేకపోతే అదే ప్రాణాంతకమవుతుంది మనిషి ఆరోగ్యం అతని సంపదలో అత్యంత విలువైనది. ఆ ఆరోగ్యాన్ని కాపాడటానికి ఉపయోగించే ఔషధాలు దేవుని వరములుగా భావించబడతాయి. అయితే ఈ పవిత్రమైన వైద్య వ్యవస్థలో నకిలీ ఔషధాలు, స్పూరియస్ మందులు, కల్తీ ఔషధాలు అనే ప్రమాదకర దుష్టశక్తులు ప్రవేశించి ప్రజల ప్రాణాలతో ఆటలాడుతున్నాయి. ఇవి కేవలం నాణ్యత లేని ఉత్పత్తులు మాత్రమే కాకుండా, సమాజానికి కనిపించని శత్రువులుగా మారాయి. మనకు తెలియకుండానే మన చేతిలోకి వచ్చి మన ఆరోగ్యాన్ని లోపల నుంచే క్షీణింపజేస్తున్నాయి. ఒక సాధారణ వ్యక్తి డాక్టర్ చెప్పిన మందు కొనుగోలు చేసి నమ్మకంతో వాడుతాడు. అతనికి ఆ మందు అసలుదా, నకిలీదా అన్న అవగాహన చాలా తక్కువగా ఉంటుంది. ఈ అవగాహన లోపాన్ని దుర్వినియోగం చేసుకుంటూ కొందరు అక్రమ వ్యాపారులు నకిలీ ఔషధాలను మార్కెట్లోకి తెస్తున్నారు. ఈ నకిలీ ఔషధాలు అసలు మందుల రూపాన్ని, ప్యాకింగ్‌ను, పేరును అనుకరిస్తాయి. కానీ లోపల ఉన్న పదార్థం అసలు మందుతో సంబంధం లేకుండా ఉంటుంది. ఇది రోగికి ఉపయోగం కాకపోవడమే కాకుండా ప్రాణహానికీ కారణమవుతుంది.స్పూరియస్ ఔషధాలు అంటే పూర్తిగా మోసపూరిత ఉత్పత్తులు. ఇవి ప్రసిద్ధ కంపెనీల పేర్లను దుర్వినియోగం చేస్తూ తయారు చేస్తారు. కల్తీ ఔషధాలు అంటే అసలు మందులో ఇతర పదార్థాలను కలిపి దాని ప్రభావాన్ని తగ్గించడం. కొన్ని సందర్భాల్లో ఇవి విషపూరిత పదార్థాలను కూడా కలిగి ఉండవచ్చు. ఈ మూడు రకాల ఔషధాలన్నీ ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ముప్పు.ఈ సమస్య ఎంత ప్రమాదకరమో అర్థం చేసుకోవాలంటే కొన్ని వాస్తవాలను పరిశీలించాలి. జ్వరానికి, దగ్గుకు తీసుకునే సాధారణ మందులుపనిచేయకపోతే అది చిన్న సమస్యగా కనిపించవచ్చు. కానీ గుండె వ్యాధులు, క్యాన్సర్, డయాబెటిస్ వంటి తీవ్రమైన రోగాలకు వాడే మందులు నకిలీగా ఉంటే రోగి ప్రాణం ప్రమాదంలో పడుతుంది. కొన్ని సందర్భాల్లో చికిత్స ఆలస్యం కావడం వల్ల పరిస్థితి అదుపులోకి రాకపోవచ్చు.

ఇంకా కొన్ని నకిలీ మందులు శరీరంలో విషప్రభావాన్ని కలిగించి కాలేయం, మూత్రపిండాలు, నరాల వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి.నకిలీ ఔషధాల వ్యాపారం ఎందుకు పెరుగుతోంది అనే ప్రశ్నకు సమాధానం లోతుగా ఉంది. ఎక్కువ లాభాల ఆశ, తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం, పర్యవేక్షణలో లోపాలు, ప్రజల నిర్లక్ష్యం ఇవన్నీ కలిసి ఈ అక్రమ వ్యవస్థకు బలం ఇస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన లేకపోవడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది. కొన్ని సందర్భాల్లో అనధికారిక మెడికల్ షాపులు, వీధి విక్రేతలు కూడా ఈ నకిలీ మందుల పంపిణీలో భాగస్వాములు అవుతున్నారు. ప్రజలు ఈ నకిలీ, స్పూరియస్, కల్తీ ఔషధాలను ఎలా గుర్తించాలి అన్నది అత్యంత ముఖ్యమైన అంశం. ఈ విషయంపై ప్రొఫెసర్ డాక్టర్ గంప విజయ్ కుమార్ మా ప్రతినిధితో మాట్లాడుతూ మొదటగా, మందు ప్యాకింగ్‌ను జాగ్రత్తగా పరిశీలించడం అలవాటు చేసుకోవాలి. ప్యాకింగ్‌పై కంపెనీ పేరు స్పష్టంగా ఉందా, అక్షర దోషాలు ఉన్నాయా, రంగు మార్పులు ఉన్నాయా అనే విషయాలను గమనించాలి. తయారీ తేదీ, గడువు తేదీ, బ్యాచ్ నంబర్, లైసెన్స్ నంబర్ తప్పనిసరిగా ఉండాలి. ఇవి లేకపోతే లేదా అస్పష్టంగా ఉంటే ఆ మందును కొనకూడదు.మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే ధర.ఇది ముఖ్యమైన విషయం మార్కెట్ లో చాలా తక్కువ ధరకు లభించే మందుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అసలు మందు ధరతో పోలిస్తే చాలా తక్కువ ధర ఉంటే అది అనుమానాస్పదంగా భావించాలి. అలాగే మాత్రల రంగు, ఆకారం, వాసనలో మార్పులు కనిపిస్తే వెంటనే వాడకాన్ని ఆపాలి.ఎప్పుడూ లైసెన్స్ ఉన్న మెడికల్ షాపుల నుంచే మందులు కొనాలి. బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలి. డాక్టర్ సూచన లేకుండా మందులు వాడకూడదు. ఆన్‌లైన్‌లో మందులు కొనుగోలు చేసే సమయంలో అధికారిక వెబ్‌సైట్లను మాత్రమే ఉపయోగించాలి. అవసరమైతే ఔషధ కంపెనీ అధికారిక వివరాలను కూడా పరిశీలించవచ్చు.భారతదేశంలో ఔషధ నియంత్రణకు కఠినమైన చట్టాలు అమలులో ఉన్నాయి. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం 1940 ప్రకారం ఔషధాల తయారీ నిల్వ పంపిణీ, విక్రయం అన్నీ నియంత్రిత వ్యవస్థలో జరుగుతాయి. కేంద్ర స్థాయిలో సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ (జణూజా) ప్రధాన పాత్ర పోషిస్తుంది. రాష్ట్ర స్థాయిలో డ్రగ్ కంట్రోలర్ కార్యాలయాలు పర్యవేక్షణ నిర్వహిస్తాయి. ఔషధాల నాణ్యతను పరీక్షించడానికి ప్రత్యేక ల్యాబ్‌లు ఏర్పాటు చేయబడ్డాయి.ఈ చట్టాల ప్రకారం నకిలీ లేదా స్పూరియస్ మందులు తయారు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. దీనికి కఠినమైన శిక్షలు ఉన్నాయి. కొన్ని సందర్భాల్లో జీవితఖైదు వరకు శిక్ష విధించే అవకాశం ఉంది. కనీసం పది సంవత్సరాల జైలు శిక్ష, భారీ జరిమానాలు విధించబడతాయి. అదనంగా వ్యాపార లైసెన్స్ రద్దు చేయబడుతుంది. సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కోర్టులో విచారణ జరుపుతారు.అధికారులు కూడా ఈ సమస్యను అరికట్టడానికి కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ తయారీ యూనిట్లపై దాడులు, అనుమానాస్పద మందుల స్వాధీనం, నాణ్యత పరీక్షలు, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కానీ ఈ పోరాటంలో ప్రజల సహకారం అత్యంత కీలకం.ప్రజలు అనుమానాస్పద మందులను గమనించినప్పుడు వెంటనే డ్రగ్ కంట్రోల్ అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది. అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి. వైద్యులు, ఫార్మసిస్టులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు అందరూ కలిసి పనిచేస్తేనే ఈ నకిలీ ఔషధాల మాఫియాను పూర్తిగా నిర్మూలించగలుగుతాము.సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే ఔషధ వ్యవస్థపై నమ్మకం ఉండాలి. ఆ నమ్మకాన్ని కాపాడటం మనందరి బాధ్యత. అవగాహన పెంపొందించుకోవడం, జాగ్రత్తగా ఉండడం, చట్టాలను గౌరవించడం ద్వారా మాత్రమే ఈ మౌనవిపత్తును ఎదుర్కొనగలుగుతాము



**ప్రొఫెసర్ డా. గంప విజయకుమార్**
**అధ్యక్షులు, అసోసియేషన్ ఆఫ్ కమ్యూనిటీ ఫార్మసిస్ట్స్ ఆఫ్ ఇండియా, తెలంగాణ రాష్ట్రం-ట్రెజరర్, ఇండియన్ ఫార్మసీ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్, తెలంగాణ రాష్ట్రం సీనియర్ విద్యావేత్త, ఫార్మసీ రంగం**

## రికార్డుల వేటలో 'కొత్తగూడెం ఏరియా' గర్జన: గడువు ముందే బొగ్గు రవాణా లక్ష్యం కైవసం!



కొత్తగూడెం మార్చి 23 ప్రజా దర్బార్: సింగరేణి సిగలో మరో మైలురాయి! కొత్తగూడెం ఏరియా కార్మికుల అలుపెరగని శ్రమ, అధికారుల పక్కా ప్రణాళికతో అసాధ్యం సుసాధ్యమైంది. 2025-26 ఆర్థిక సంవత్సరం ముగియడానికి ముందే, నిర్దేశించిన బొగ్గు డిస్పాచ్ లక్ష్యాన్ని ఛేధించి కొత్తగూడెం ఏరియా సంచలనం సృష్టించింది. లక్ష్యం చిన్నబోయింది.. కార్మికుల ధాటికి! కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సిహెచ్‌పి ద్వారా ఈ ఏడాది 49.50 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయాలని యాజమాన్యం లక్ష్యంగా నిర్ణయించింది. మార్చి 31వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ, మన కార్మికుల 'నల్లబంగారం' వేట ధాటికి ఆ లక్ష్యం చిన్నబోయింది. మార్చి 22 నాటికే 50.15 లక్షల టన్నుల బొగ్గును డిస్పాచ్ చేసి, నిర్ణీత గడువు కంటే 9 రోజుల ముందే విజయకేతనం ఎగురవేశారు. ఈ అద్భుత విజయం సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక సంఖ్య కాదు, వేలాది మంది కార్మికుల చెమట చుక్కల విజయం. అధికారుల సమన్వయం, ఉద్యోగుల పట్టుదల వల్లే ఈ ఘనత సాధ్యమైంది. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మనం మరిన్ని శిఖరాలను అధిరోహించాలి." ఈ సంబరాల్లో జీఎంతో పాటు ఏరియా ఇంజనీర్ కే.ఎస్.ఎన్. రాజు, ఎస్.ఇ (ఈ అండ్ ఎం) అజ్మీరా శ్రీనివాస్, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఘట్టయ్య పాల్గొన్నారు. కార్మికుల సమిష్టి కృషిని వారు కొనియాడారు. రికార్డు స్థాయి రవాణాతో కొత్తగూడెం ఏరియా సంస్థలోనే మేటిగా నిలిచిందని నేతలు ఆనందం వ్యక్తం చేశారు

## బిజెపి నాయకులకు ముందస్తు అరెస్ట్

మండల్, మార్చి 23( ప్రజా దర్బార్) మద్దూరు: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకుమద్దూర్:బిజెపి నాయకులకు ముందస్తు అరెస్ట్ మద్దూర్:మండల్, మార్చి 23( ప్రజా దర్బార్) మద్దూరు: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు నిర్వహించిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి మద్దూరు మండల బిజెపి నాయకులను మద్దూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు నాయకులు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన హక్కును కాలరాస్తూ అర్ధరాత్రి వేళల్లో అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనం ఈ చర్యలు ప్రజల సమస్యలపై చిత్తశుద్ధి లేకపోవడాన్ని చూపిస్తున్నాయని ప్రజల కోసం పోరాడే స్వరాన్ని అణచివేయలేరు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి అక్రమ అరెస్టులను ఖండించాలి, బిజెపి నాయకులు, కే శంకర్, సిపిరి వెంకటయ్య, విజయభాస్కర్ రెడ్డి, బొబ్బిలి




సుధాకర్ రెడ్డి, రాజు గౌడ్, అల్లరి సాయిలు, బర్ల రవి, రాఘవేందర్, గడ్డమీద శ్రీనివాస్, పి వెంకటేష్,

## కామ్రేడ్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల 95వ వర్ధంతి..

కారేపల్లి, ప్రజాదర్బార్ మా ర్చ్ 23 జాతీయ ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాద నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వలసవాద సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమంలో రైతులు కూలీలు వ్యవసాయ కార్మికులు భాగస్వాములు కావాలని అఖిలభారత రైతు కూలీ ఏఐకేఎంఎస్ సంఘం జిల్లా నాయకులు వై ప్రకాష్ అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం దేశవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం జాతీయ అమరవీరుల సంస్కరణ దినోత్సవం లో ఖమ్మం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సెంటర్లో అఖిలపక్షాల రైతు సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. స్వేచ్ఛ స్వతంత్రాల కోసం నూనుగు మీసాల నూతన యవ్వనంలోనే నవ్వుతూ ఉరికంబాన్ని ముద్దాడిన జాతీయ అమరవీరులు కామ్రేడ్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల 95వ వర్ధంతిలో పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వివిధ అఖిలపక్షాల రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ జాతీయ ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాద నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న వలసవాద సామ్రాజ్యవాద అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమంలో రైతులు కూలీలు వ్యవసాయ కార్మికులు భాగస్వాములు కావాలని వ్యవసాయ రంగాన్ని కార్మిక రంగాన్ని దివాలా తీయించే




స్వేచ్ఛ వాణిజ్యాల ఒప్పందాన్ని విద్యుత్ బిల్లును రద్దు చేయాలని వ్యవసాయ ఉత్పత్తుల ధరలకు ఎం ఎస్ పి చట్టబద్రత హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు మోడీ అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామికవాదుల పోరాటాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతు కూలీ ఏఐకేఎంఎస్ సంఘం నుండి ఎస్కే కాసిం, గిరి ,టి అప్పారావు, మోహన్ రావు, భాస్కర్, టి వెంకటేశ్వర్లు, మస్తాన్, గంగుల శ్రీను తదితరులు పాల్గొన్నారు..

## ప్రజలకు అందుబాటులో పల్లె దవాఖాన

### గ్రామ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం.ఎన్ హెచ్ ఎం నిధులు రూ.20 లక్షలతో పల్లె దవాఖాన భవనానికి భూమి పూజ.

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి 23: ప్రజల అందరికి వైద్యం అందుబాటులో ఉండటానికి పల్లె దవాఖాన అవసరామని రాయపోల్ సర్పంచ్ అచ్చన మమత శ్రీశైలం అన్నారు. ఈ మేరకు ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామంలో జిల్లా మెడికల్ హెల్త్ ఆధ్వర్యంలో ఎన్ హెచ్ ఎం నిధులనుండి రూ.20 లక్షల రూపాయలతో పల్లె దవాఖానకు గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలందరికి వైద్యం అందుబాటులో ఉండటానికి పల్లె దవాఖాన లు అవసరమని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ప్రథమ చికిత్స కోసం పల్లె దవాఖాన ఆసుపత్రిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోదల శేఖర్ రెడ్డి, వార్డు సభ్యులు రావుల ప్రవీణ్ కుమార్, కంటే హారిక లింగం, అచ్చన శ్రీకాంత్, డొంకని మహేందర్ గౌడ్, అచ్చన మణెమ్మ బీరప్ప, సార్ల అంజయ్య, బుయ్య రాధిక సుధాకర్ గౌడ్, పాశం నర్సింహా గౌడ్, జిల్కపెల్లి



అంజలి సందీప్ రెడ్డి, ఏర్పుల అర్జున్, మొలుగు అనిత సంజీవ, చిన్నెల్లి శిరీష లింగం, దొండ శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు మైలారం యాదయ్య, పలపు రఘు, తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి -- మెరుగైన వైద్య సేవలు అవసరం



జన్నారం, మార్చి 23 (ప్రజాదర్బార్)విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోనూ ప్రతిభ చూపాలని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ సూచించారు. కవ్వాల్ టైగర్ జోన్ పర్యటన అనంతరం జన్నారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలను పరిశీలించారు. గొండు భాష మాట్లాడుతున్నామని విద్యార్థులు తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో నీటి కొరత, 30 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయాలనే అంశాలను స్థానికులు ప్రస్తావించగా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిని కూడా పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఎంఆర్ఓ .రామ్ మోహన్, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ , సి ఐ రమణ మూర్తి, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమాన్ని విస్మార్పించిన బడ్జెట్..

## రాష్ట్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరించాలి..సిపిఎం డిమాండ్-సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు


కారేపల్లి, ప్రజాదర్బార్ మా ర్చ్ 23 తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు కావస్తోంది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను దగా చేసింది. 2026-27 సంవత్సరానికి అసెంబ్లీలో మూడోసారి ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ 3,24,233 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్లో శాఖల వారి కేటాయింపులు చూస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంకెల గారడి తప్ప ప్రజా సంక్షేమానికి ఏమాత్రం చిత్తశుద్ధి కనిపించట్లేదని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు,సింగరేణి మండల కేంద్రం లో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు. కె నరేంద్ర అధ్యక్షతన ఈ సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు 6 గ్యారెంటీలు 420 హామీల అమలకు 50 వేల 713 కోట్ల రూపాయలు ఏమాత్రం సరిపోయేది కాదు తక్షణమే బడ్జెట్ నిసవరించాలని ఆయన అన్నారు.వృద్ధులకు వితంతువులు 4000 పెన్షన్,వికలాంగుల 6000 వేల పెన్షన్ మహిళలకు 2500. భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఏడాదికి 12,000 ఊసే లేదు,ఎప్పుడు ఇస్తారో కూడా చెప్పలేదు వ్యవసాయ రంగానికి కేటాయించిన 23 వేల179 కోట్ల రూపాయలు కేటాయింపు చూస్తా ఉంటే వ్యవసాయ రంగంపై ప్రభుత్వానికి ఉన్నశ్రద్ధ తెలుస్తుంది మానవ అభివృద్ధికి దేశ అభివృద్ధి కి ఎంతో అవసరమైన విద్యారంగ అభివృద్ధికి కేటాయింపు నామ మాత్రమే ప్రభుత్వం విద్య రంగాన్ని కాపాడాల్సిన వారే బడ్జెట్ కేటాయింపు చూస్తుంటే ప్రైవేటు విద్య ప్రోత్సాహం వైపే మొగ్గు చూపుతుంది తీరు తెలుస్తుంది,అధికారంలోకొస్తే సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పింది తీరా ఇప్పుడు చూస్తే, 67,000 ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నారు అవి కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగాలే ఉన్నాయి అన్ని కలిపి,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినకా విచ్చినవి కేవలం 20 వేల ఉద్యోగాలు మాత్రవేం,ప్రజలు అత్యధికంగా అనారోగ్యాశీ సమస్యలు ఎదుర్కొంటున్నారు, ప్రాధాన్యత కలిగిన వైద్య రంగానికి 13,679 కోట్ల రూపాయలు,పేదల వైద్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపిస్తుంది,బడ్జెట్లో లక్షలాది కార్మికులు ఉన్న రాష్ట్రంలో 998 కోట్ల కేటాయించటం కార్మిక సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదు అంటానికి ఇంతకంటే నిదర్శనం ఏముంది కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి మూడు లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేశామని చెప్తుంది ప్రాజెక్టులు.పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా సంక్షేపదకాలు సక్రమంగా అమలు చేయకుండా అప్పు చేసిన డబ్బు దేనికి ఖర్చు పెట్టారో కూడా తెలియటం లేదు ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్లో శాఖల వారి కేటాయింపులుచూస్తే ఉత్పత్తి రంగానికి నిధులు తగ్గిస్తూ ప్రాధాన్యత లేని రంగానికి నిధులు కేటాయించి కమిషన్ల కోసం దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకొని విధంగా వ్యవహారాలు ఉన్నాయి తల్లితగ్గిరిజన తరగతుల సంక్షేమానికి నీతులు కోతపెట్టి బడ్జెట్ అంకెల్లో సూపిస్తూ ప్రజలను గారడి చేస్తున్నారు.గత బడ్జెట్ కేటాయింపులు కూడా అక్రమంగా ఖర్చులు చెయ్యలేదు,ఉపాధి హామీ పనులకు కేంద్రం తెచ్చిన వి బి జి రామ్ జి కొత్త స్కీం ప్రకారం కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం నిధులు



కేటాయించాలని నిబంధన విధించింది,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామీణ పేదలతో పాటు పట్టణ ప్రాంత ప్రజలకు కూడా 150 రోజులు పని కల్పిస్తామని రోజు కూలి 400 చెల్లిస్తామని హామీ ఇచ్చింది బడ్జెట్లో దాని ఊసు లేదు పేదలకు ఉపాధి పని దూరమయ్యే ప్రమాదం పొంచి ఉంది,కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ తులం బంగారం,విద్యార్థినులకు స్కూటీలు,ఉద్యోగ అవకాశం నిరుద్యోగులకి భృతి, రైతు రుణమాఫీ అందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే వంటివి అమలు వైపుగా ఏం కనిపించట్లేదు కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం వెళ్ళబుచుతూ మోసం చేస్తూ వస్తుంది రైతు భరోసా,దళిత గిరిజన వెనకబడిన తరగతుల సంక్షేమ నిధుల్లో కూడా కోత పెడుతుంది,ఇది కోతల బడ్జెట్,కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక బడ్జెట్,అన్ని వర్గాల ప్రజలను విస్మరించిన బడ్జెట్ పునసమీక్షించి ప్రాధాన్యత రంగాలకు బడ్జెట్ను పెంచేలా ప్రస్తుత బడ్జెట్ సవరించాలని ఆయన డిమాండ్ చేశారు సమావేశంలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు వజ్జా రామారావు.భానోత్ బన్సీలాల్.దాసరి మల్లయ్య. తేజావత్ చందర్.దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు..

# అమాయక మహిళలను వ్యభిచార రొంపిలోకి దింపుతున్న "ఫ్రెండ్ యాప్స్"

-ఫోన్లో అబ్బాయిలతో మాట్లాడితే డబ్బులు ఇస్తామంటూ దగా కోరు ప్రకటనలు. -ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మహిళలకు డబ్బులు ఎరవేస్తున్న కంత్రి యాప్ లు - ఫ్రెండ్షిప్ పేరుతో ఉచ్చులో లాగి వ్యభిచార రొంపిలోకి దింపుతున్న ఆన్ లైన్ బ్రోకర్ ముఠాలు. -విచ్చలవిడి ప్రకటనలతో చదువుకునే విద్యార్థులను సైతం ఉచ్చులోకి లాగుతున్న కంత్రి గాళ్లు. -ఎక్కువ డబ్బులు వస్తాయని ఆశ చూపి తీరా అకౌంట్లో అరకోర డబ్బులు వేస్తున్న కేటుగాళ్లు. -పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాల వరకు ఎగబాకిన ఆన్ లైన్ వ్యభిచారం. -తస్మాత్ జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్న పోలీసులు.







కొత్తూరు, మార్చి 23 (ప్రజా దర్బార్): మహిళల అమాయకత్వం, నిరుద్యోగ యువతుల అశ్రద్ధ, మితిమీరిన డబ్బుల ఆశ ఇవి ఇప్పుడు కొత్తముప్పుగా మారుతున్నాయి. అబ్బాయిలతో మాట్లాడితే డబ్బులు వస్తాయి "స్నేహం చేయండి.. ఆదాయం పొందండి" అంటూ కొన్ని యాప్ లు సోషల్ మీడియాలో నిత్యం ఆకర్షణీయ ప్రకటనలు విసురుతున్నాయి. ఈ డిజిటల్ వలలో పడుతున్నవారు చదువుకుంటున్న నిరుద్యోగ యువత లే కాదు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న గృహిణిలు, సాదాసీదా మధ్యతరగతి మహిళలు కూడా ఉన్నారు. ప్రేమగా మొదలయ్యే ఈ చాట్ లు క్రమంగా అశ్లీలత పంట పండిస్తున్నాయి. స్నేహం పేరుతో ప్రారంభమైన సంభాషణలు ఒక దశలో అశ్లీల సంభాషణలుగా మరొక దశలో అడ్డగోలు వీడియో కాల్స్ గా మారిపోతున్నాయి. అవసరతను వేటగా మార్చుకున్న డిజిటల్ బ్రోకర్ ముఠాలు అమాయక హృదయాలను ఆన్ లైన్ వ్యభిచార మార్కెట్లలోకి నెట్టేస్తున్నాయి. విరు చూపించే లాభం కూడా పెద్ద మోసవమే వందలాదిమంది పురుషులతో అశ్లీల కాల్స్ చేయించి లైవ్ చాట్ పెట్టించి ఈ యాప్ ల యజమానులు లక్షల్లో సంపాదిస్తారు. కానీ ఈ మహిళలకు మాత్రం తృణం కూడా అందదు. సోషల్ మీడియా అనేది వేదిక ఇప్పుడు ఒక ప్రకటిత ముఠా కేంద్రమైపోతుంది. పేదరికం, నిరుద్యోగం, నిరక్ష సంస్కారం అనే మూడు త్రివేణి సంగమాలు ఈ మోసగాళ్లకు ఆయుధంగా మారాయి.

-డిజిటల్ వలలో అమాయక మహిళలు.

సోషల్ మీడియా చాట్ యాప్ల ప్రపంచం ఇప్పుడు కొత్త ముఠాల వ్యాపార కేంద్రంగా మారుతుంది. "ఫ్రెండ్షిప్ చేయండి.. ఆదాయం పొందండి" అంటూ ఆకర్షణీయ ప్రకటనలతో కొన్ని ఫ్రెండ్ యాప్ లు నిరుద్యోగ యువతులను గృహణిలను మోసం చేస్తున్నాయి. ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం, తక్షణ డబ్బు అవసరం వంటి కారణాలవల్ల అమాయక మహిళలు ఈ యాప్ ల వలలో చిక్కుతున్నారు. మొదట సాదాసీదా చాటింగుతో ప్రారంభమయ్యే పరిచయాలు క్రమంగా అశ్లీల సంభాషణలకు వీడియో కాల్స్ కు దారితీస్తున్నాయి. చివరికి ఈ చాటింగ్ ఒక అక్రమ వ్యభిచార వాణిజ్యానికి మార్గం సుగమం చేస్తుంది. ఈ యాప్ల వెనుక నడుస్తున్న సైబర్ బ్రోకర్ ముఠాలు మహిళలను మోసగించి లైవ్ చాట్,అశ్లీల వీడియోల ద్వారా లక్షల్లో సంపాదిస్తున్నాయి. కానీ బాధ్యత మహిళల ఖాతాల్లో మాత్రం అరకొర డబ్బులు మాత్రమే పడుతున్నాయి. విద్యార్థినిలు, గృహిణులు, మధ్యతరగతి మహిళలు ఇలా అనేక వర్గాలు ఈ ముప్పుకు బలి అవుతున్నారు.

-గ్రామీణ ప్రాంతాలకు విస్తరించిన ఆన్ లైన్ వ్యభిచారం.

ఇంతకుముందు నగరాలకు మాత్రమే పరిమితమై ఉన్న ఆన్ లైన్ వ్యభిచారం ఇప్పుడు గ్రామీణ ప్రాంతాలలోనూ వేగంగా విస్తరిస్తుంది. మొబైల్, ఇంటర్నెట్ వినియోగం పెరగడంతో గ్రామీణ మహిళలు కూడా "ఫ్రెండ్ యాప్" లు వంటివి ఉపయోగిస్తూ ఆకర్షణీయ ప్రకటనలు ఆదాయ వాగ్దానాలకు లొంగిపోతున్నారు. గ్రామాలలోని నిరుద్యోగ యువతులు, మధ్యతరగతి గృహిణిలు తమ ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు అత్యుత్సాహం చూపడమే కాక సంపాదన కోసం సైబర్ బ్రోకర్ ముఠాలతో విచిత్రమైన డిజిటల్ వలలలో చిక్కుకుంటున్నారు. ఇలా పట్టణాల్లో మొదలైన డిజిటల్ వ్యభిచారం ఇప్పుడు ఇంటర్నెట్ విస్తరణవల్ల గ్రామీణాల్లోని అమాయక మహిళలను డబ్బు ఆశతో టార్గెట్ చేయడంలో పొడవైన షెడ్యూలు కలిగి ఉంది. ఫేక్ చాటింగ్, వ్యక్తిగత డేటా దోపిడీ, అశ్లీల వీడియో కాల్స్, మోసపూరిత లావాదేవీలు గ్రామీణ ప్రాంతాల్లో కూడా వాస్తవమైన ముప్పుగా మారాయి.

-సమాజానికి ముప్పుగా మారిన సైబర్ వ్యభిచారం.

సైబర్ వ్యభిచారం ఇప్పుడు భారత సమాజాన్ని భయాందోళనకు గురి చేస్తున్న తీవ్రమైన ముప్పుగా మారింది. టెక్నాలజీ అనుకూలంగా మారుతున్న కాలంలో నగరాలు మాత్రమే కాదు ఇంటర్నెట్ విస్తరించిన ప్రతి గ్రామీణ ప్రాంతంలోనూ ఫ్రెండ్ యాప్ లు నకిలీ చాట్ వేదికలు మోసకరమైన ఆదాయ వాగ్దానాలు అమాయక మహిళలను ఉచ్చులోకి లాగుతున్నాయి. డబ్బుతో ఆకర్షించే ప్రకటనలు ఫేక్ ప్రొఫైల్స్, చాటింగ్ ద్వారా మొదలయ్యే పరిచయాలు క్రమంగా మహిళలను ఆర్థిక, మానసిక, సామాజిక సంక్షోభాల్లోకి నెడుతున్నాయి. ఈ డిజిటల్ వ్యభిచారం వల్ల కుటుంబ జీవితం పరస్పర నమ్మకం గౌరవం కూడా ప్రమాదంలో పడుతుంది.

-నిపుణుల సలహా..

ఆన్ లైన్ డబ్బులు ఆశ చూపే "ఫ్రెండ్ యాప్" ల వెనక వ్యభిచార ముఠాలు కుయుక్తులు ఉన్నాయని యువత తప్పనిసరిగా గుర్తించాలి. మోసపూరిత వ్యభిచార బంధాలకు లొంగితే జీవితమే ప్రమాదంలో పడే అవకాశం ఉంది. తెలియని యాప్ లు ఆకర్షణీయ ప్రకటనలను విశ్వసించ కూడదు. వ్యక్తిగత డేటాను ఎలాంటి ప్లాట్ ఫామ్ లో షేర్ చేయకూడదు. అవాంఛిత కాల్స్ ను వెంటనే అడ్డుకోవాలి. ఎవరైనా పదేపదే ఫోన్ కాల్స్ నుంచి గాని మెసేజ్ నుంచి గాని వేధిస్తున్నట్లయితే కుటుంబ సభ్యులకు దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ సంప్రదించి మనం సమస్యలలో చిక్కుకోకుండా కాపాడుకోవాలి. మోసపూరితమైన ఈ యాప్ లా వలన యువత ప్రమాదంలో పడే అవకాశం ఉంది. ప్రతి యాప్ ను ఫోన్లోకి డౌన్లోడ్ చేయవద్దు. ఆప్షన్లు గమనించకుండా పర్మిషన్లు ఇవ్వవద్దు. చెడు ఆకర్షణలకు లోనై జీవితాలను పాడు చేసుకోవద్దు. ఏదైనా ఆన్లైన్ మోసానికి గురైనట్లయితే మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో గాని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కానీ 1930, 112 టోల్ ఫ్రీ నెంబర్ లను సంప్రదించండి.కొత్త యాప్ లను డౌన్లోడ్ చేసుకోకుంటే అదే మీకు రక్ష. సీఐ, నరసయ్య.. కొత్తూరు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రంతో శ్రీరామ భక్తులకు స్వాగతం పలుకుతున్న శ్రీరామసేన



అశ్వారావుపేట, మార్చి 23 ప్రజా దర్బార్ సుధీర ప్రాంతాల నుండి అశ్వారావుపేట మీదుగా భద్రాచలం వైపు తరలివెళ్తున్న శ్రీరామ భక్తులకు అశ్వారావుపేట నియోజవర్గ కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్ రింగ్ వద్ద శ్రీరామ భక్తులకు ఘనంగా స్వాగతం పలుకుతూ స్థానిక భక్తులు ఫ్లెక్సీ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన కూడలి మధ్యలో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రంతో కూడిన భారీ ఫ్లెక్సీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీకగా భావిస్తూ ఆయన చిత్రాన్ని ప్రతిష్ఠించి, "భద్రాచలం పాదయాత్రికులకు స్వాగతం" అంటూ ఫ్లెక్సీలో సందేశం వచ్చేవిధంగా అశ్వారావుపేట శ్రీరామ భక్తులు ఏర్పాటు చేయటం గమనర్హం.

## పొనకల్‌లో అంగన్వాడీ సెంటర్‌లో శ్రీమంతాల కార్యక్రమం ఘనంగా



జన్నారం , మార్చి 23( ప్రజాదర్బార్) జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ సర్పంచ్ జక్కు సుష్మ - భూమేష్ ఆధ్వర్యంలో పొనకల్ అంగన్వాడీ-4 సెంటర్‌లో శ్రీమంతాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ పరిధిలోని 11 అంగన్వాడీ కేంద్రాల నుంచి వచ్చిన గర్భిణీ స్త్రీలకు సంప్రదాయ బద్ధంగా శ్రీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లక్సెట్టిపేట్ సీడీపీవో రేష్మ, ఎంపీడీఓ ఉమర్ షరీఫ్, సూపర్వైజర్ కవిత, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఎంపీపీఎస్ పాఠశాల టీచర్ విజయతో పాటు మహిళలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## విప్లవ నిప్పుకణం భగత్‌సింగ్‌కు నివాళి..

చేవెళ్ల, మార్చి 23(ప్రజాదర్బార్): చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్‌సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన మహావీరుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. భగత్‌సింగ్‌తో పాటు సుఖ్‌దేవ్, రాజగురులను బ్రిటిష్ ప్రభుత్వం ఉరితీయడం దేశవ్యాప్తంగా ఆగ్రహాన్ని రేకెత్తించిందని, వారి త్యాగాలతో యువత పెద్దఎత్తున స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములయ్యారని తెలిపారు. పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం వారు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. ప్రస్తుతం సమాజంలో భగత్‌సింగ్ కలలుగన్న స్వాతంత్ర్యం కనిపించడంలేదని, పేదలు మరింత పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారని విమర్శించారు. నాణ్యమైన విద్య, వైద్యం అందుబాటులో లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, డబ్బు ఉంటే తప్ప చదువుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్యం అంగడిలో సరుకులుగా మారాయని అన్నారు.

## రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతాం

## నిర్బంధాలను ఛేదించి.. అసెంబ్లీని ముట్టడించిన బీజేపీ వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు

కుల్కచర్ల,మార్చి 23(ప్రజాదర్బార్) తెలంగాణను భ్రష్టు పట్టిస్తూ, కమీషన్ల కోసం కక్కుర్తి పడుతున్న రేవంత్ సర్కార్‌కు చరమగీతం పాడే వరకు మా పోరాటం ఆగదని వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు మేరకు సోమవారం చేపట్టిన "అసెంబ్లీ ముట్టడి" కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీని ముట్టడించిన వికారాబాద్ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం కల్లబొల్లి మాటలు చెప్పి నేడు రైతులను, నిరుద్యోగులకు, మహిళలను, ప్రజలను, నింద ముంచిందని అన్నారు. వెంటనే కాంగ్రెస్ పార్టీని ఇచ్చిన 420 హామీలను అములు చేయాలని లేనిచో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రతి అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను,ప్రజాప్రతినిధులు అడ్డుకుంటామని హెచ్చరించారు. సామాన్యుడి బతుకును ఆగం చేస్తున్న ఈ అరాచక పాలనపై సమరశంఖం పూరిస్తూ.. పేదల గొంతుకై అసెంబ్లీ సాక్షిగా నిరసన



తెలియజేయడం జరిగిందన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా పక్షాన పోరాడే బీజేపీ సైనికులను ఆపడం ఎవరి తరం కాదని అన్నారు. అనంతరం వారిని ముషీరాబాద్ పోలీసు స్టేషన్ కి తరలించారు. అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో బీజేపీ కుల్కచర్ల మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్,గండ్వీడ్ బీజేపీ నాయకుడు ప్రభు నాయక్ పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయి అడ్డగోలుగా మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు


**- ఆరు గ్యారెంటీలు ఆగకుండా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంది**
**- బీఆర్ఎస్ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం**
**- వాళ్ళు చేసిన రూ.8.50 లక్షల కోట్ల అప్పులకు**
**- వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి : మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్**



**హసన్ పర్తి (ప్రజాధర్బార్ )మార్చి 23:**రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి వ్యవస్థలాన్ని నాశనం చేసిన బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆవాలు చివాకులు పేలడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ హసన్ పర్తి మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ బారాస నాయకులను విమర్శించారు. మండలంలోని ఎర్రగట్టు గుట్ట వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ ఆధ్వర్యంలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామల సర్పంచులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని విమర్శించే వారు ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని గత ప్రభుత్వం యిచ్చినతులం బంగారం ఏమైందని, ఉద్యోగాలు ఏమైనాయనీ, దళిత బందు అన్నారనీ, తొలి ముఖ్యమంత్రి దళితుడికే అన్నారని, కేజీ టు పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్య అమలు చేస్తామన్నారనీ, ఇంటికో ఉద్యోగం అన్నారు, భూమిలేని ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల భూమి ఇస్తామన్నారు, దాంతోపాటు ఒక సంవత్సరం పెట్టుబడి కూడా ఇస్తామన్నారు, బీసీ బందు అన్నారు ఇందులో ఎన్ని ఇచ్చారో ముందు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాతనే నోటిఫికేషన్లు వేసి సక్రమంగా ఎగ్జామ్స్ నిర్వహించి 70 వేల మందికి ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది అని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ లోనే ఉద్యోగాలు వచ్చాయి 10 సంవత్సరాలలో మీరు ఒక్క రేషన్ కార్డులు కూడా కొత్తవి ఇవ్వలేదనీ కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇచ్చి ప్రతి కుటుంబానికి ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్నబియ్యం ఇస్తుందనీ ఇందిరమ్మ ఇండ్లు, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు కరెంటు ఉచితం 2 లక్షల వరకు రైతుల రుణాలు మాఫీ సన్నవడ్లకు 500 బోనస్ మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలు పెట్రోల్ బంకులు అప్పజెప్పారనీ అన్నారు. మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని మీ చేతిలో పెడితే ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చకుండా మీ సొంత ఆస్తులు పెంచుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారనీ పైగా ప్రజలను మభ్యపెడుతూ బంగారు తెలంగాణ చేసిన మన తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చూస్తే అన్ని అప్పులే అని అన్నారు. కల్వకుంట్ల చేసిన అప్పు 8 లక్షల కోట్లు అప్పులకు మిత్తి కాంగ్రెస్ పార్టీ కట్టుకుంటూనే అభివృద్ధినీ సాధించుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి మూడెకరాల భూమి ఇస్తామన్నారు మీ ఆస్తులన్నీ ఈ పది సంవత్సరాల్లో ఇంత భూమి మీకు ఎక్కడినుండి వచ్చింది ఇన్ని ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి ఉద్యమకాలను ఆదుకుంటామని చెప్పి ఉద్యోగాలు ఇస్తామని ఇంటి స్థలం ఇస్తామని చెప్పారు. తెలంగాణలో సమస్య లేదు బంగారు తెలంగాణగా చేసిన అన్న మీరు మళ్లీ సమస్యల గురించి కాంగ్రెస్ పార్టీ చేస్తలేదని అనడం విడ్డూరం అని పేర్కొన్నారు. మీరు రైతుబంధు పేరుతో వందల వేల ఎకరాలు ఉన్న వారికి ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారనీ, కాలేశ్వరం అక్కడ కట్టడం కరెక్ట్ కాదు అని ఇంజనీర్లు చెబితే మీకు నచ్చిన చోట కట్టి నాణ్యత లేకుండా కట్టి కాలేశ్వరం కూలిపోయేలా చేశారనీ దాంట్లో వేలకోట్ల రూపాయల అవినీతి చేశారనీ అన్నారు. మీరు కాంగ్రెస్ పార్టీని ఉద్యోగాల రైతుల విద్య ఉద్యోగస్తుల గురించి కానీ అడిగే అర్హత మీకు లేదనీ బడ్జెట్లో విద్యకు అధిక నిధులు కేటాయించామణి ఇప్పుడు కొత్తగా టెన్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నారనీ ఫ్రీ ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు మౌలిక సదుపాలతో ఏర్పాటు చేసి పేద పిల్లలకు విద్యను అందించాలనే ఉద్దేశంతో ఫ్రీ ప్రైమరీ స్కూల్లో వచ్చే జూలై నుండి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజన పథకం పెట్టి గవర్నమెంట్ విద్యను ప్రోత్సహించి పేద కుటుంబాలకు భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తుంటే విమర్శల అని మండిపడ్డారు. స్కిల్స్ యూనివర్సిటీలు పెట్టి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటున్నారు, ప్రభుత్వ ఉద్యోగస్తులకు జీవిత బీమా ప్రకటించారు మీరు రైతులకే రైతు బీమా ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నారనీ, కొత్తగా రెండు లక్షల మందికి పెన్షన్లు ఇవ్వబోతున్నారు బీఆర్ఎస్ పాలన కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడాను గమనించి మీ 10 సంవత్సరాల మాయమాటలు విని ప్రజలు విసిగిపోయి ఇప్పటివరకు జరిగిన ప్రతి ఎన్నికల్లో అది జూబ్లీహిల్స్ ఎలక్షన్ మొదలుకొని కంటోన్మెంట్ ఎలక్షన్ గ్రామపంచాయతీ ఎన్నికలు పురపాలక ఎన్నికలలో అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టుకుంటూ వస్తున్నారు. రేపు జరగబోయే కార్పొరేట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తది వచ్చే 2029 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పక్క అధికారంలోకి ధీమా వ్యక్తం చేశారూ. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు చల్లా రాకేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మండల మహిళా ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, నాగారం సర్పంచ్ లావణ్య సంతోష్, సీతానగరం సర్పంచ్ రమేష్ యాదవ్, పుల్ల రవీందర్ ఆరెల్లి వెంకటస్వామి, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ బిగుల్ల సురేష్, పెద్దమ్మ నరసింహ రాములు, వీసం సురేందర్ రెడ్డి, డైరెక్టర్లు గరిగే రాజు, పెద్దమ్మ జితేందర్, అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక చేయూత

**-గ్రూప్ ఇన్సూరెన్స్ కింద రూ.1 కోటి మంజూరు**






**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, ప్రజాదర్బార్ మార్చి 23:** విధుల్లో ప్రాణాలు కోల్పోయిన విద్యుత్ శాఖ అసిస్టెంట్ లైన్‌మెన్ ఓర్సు సురేష్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం కింద రూ. 1 కోటి ఆర్థిక సాయం మంజూరు చేసింది. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అందజేసి,కుటుంబ సభ్యుల ఖాతాల్లో జమ చేసినట్లు టీజి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జిల్లా ప్రాంతీయ కార్యవర్గం వెల్లడించింది. మోత్కూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో సురేష్ మృతి చెందిన విషయం తెలిసిందే. విద్యుత్ ఉద్యోగుల కృషి వల్లే రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమవుతోందని, కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ భీమా సాధనలో సహకరించిన 1104 యూనియన్ ప్రాంతీయ కార్యవర్గానికి సురేష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి ,యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ కందాల సురేష్,భువనగిరి డీఈ సంగం వెంకటేశ్వర్లు,మోత్కూరు ఏడిఈ బాలునాయక్,1104 యూనియన్ ప్రాంతీయ అధ్యక్షులు పడిగం యాదగిరి,జిల్లా కార్యదర్శి సూత్రావే అమర్నాథ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు వెంకటేశం,జిల్లా అదనపు కార్యదర్శి పి తిరుమలయ్య,భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్,డివిజన్ కార్యదర్శి టి రమేష్ రెడ్డి,డివిజన్ కార్యనిర్వహక అధ్యక్షులు పంపర సత్యనారాయణ,అదనపు కార్యదర్శి బాబు గౌడ్,చౌటుప్పల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అల్లే రమేష్,సోమేశ్వర్ రెడ్డి,నంబూరి శ్రీనివాసరావు,విద్యుత్ శాఖ అధికారులు,యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ కార్యాలయంలో కుక్కల సంచారం... భయాందోళనలో ప్రజలు

**-అధికార కార్యాలయం కుక్కల ఆవాసమా?**
**-శాఖల మధ్య తిరుగుతున్న కుక్కలు ఎప్పుడు ఏం జరుగుతుందో..?**
**-ఎవరిని అయినా కరిస్తే బాధ్యత ఎవరిది..?**





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 23**:యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అల్లరి కుక్కల సంచారం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది.కార్యాలయ ప్రాంగణంలో అనేక కుక్కలు స్వేచ్ఛగా తిరుగుతూ ప్రతి శాఖ వద్ద సంచరిస్తుండడం గమనార్హం.అధికారుల మాదిరిగా కార్యాలయం అంతా తిరుగుతున్న ఈ కుక్కలతో ఉద్యోగులు మరియు కార్యాలయానికి వచ్చే ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నాయి.ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు తమ పనుల కోసం కలెక్టరేట్‌ను సందర్శిస్తుంటారు.అయితే, అక్కడ కుక్కలు నిర్బంధం లేకుండా తిరుగుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో అనే ఆందోళన నెలకొంది.దీని వల్ల ప్రజలు,ఉద్యోగులు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం.ఈ సమస్యపై సిబ్బంది పెద్దగా పట్టించుకోకపోవడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మార్చుతోంది.కుక్కలు ఎవరినైనా ఆకస్మికంగా దాడి చేసే అవకాశం ఉన్న నేపథ్యంలో,తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో ఇతర ప్రాంతాల్లో కుక్కల దాడుల ఘటనలు జరిగిన నేపథ్యంలో,ఇలాంటి నిర్లక్ష్యం తీవ్రమైన పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది.కలెక్టరేట్ వంటి ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయంలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు కావాల్సిన అవసరం ఉంది.కుక్కల నియంత్రణ కోసం మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు మరియు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.లేకపోతే ఎవరైనా గాయపడే ప్రమాదం ఉన్నం దున ,సంబంధిత అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు.

## దేశ భక్తికి ప్రతిరూపం భగత్‌సింగ్



**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 23(ప్రజాదర్బార్)**భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 23 1931 సంవత్సరంలో భగత్ సింగ్ ,రాజ్ గురు సుఖదేవులు తమ ప్రాణాలను దేశం కోసం కృణప్రాయంగా అర్పించిన రోజు అని అన్నారు. అంతరాలు, విపక్షాలు లేని శ్రమ దోపిడీ లేని సమ సమాజం కావాలని పోరాడి ఉరికొయ్యలకు బలైన విప్లవ వీర కిశోరాలు వారు నిజమైన దేశభక్తులని అన్నారు. నిజమైన స్వతంత్రం అంటే కేవలం బ్రిటిష్ పాలకులు వెళ్లిపోవడమే కాదు సామాన్యుడు కార్మికుడు రైతులు ప్రతి ఒక్కరూ దోపిడీకి గురి కాకుండా జీవించగలగడమని అని నమ్మిన వ్యక్తి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య, ఆవుల కలమ్మ, సిఐటియు నాయకులు ఆంజనేయులు పాల్గొన్నారు

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ..

**- సిఆర్ పిఎఫ్ ప్రోగ్రాం ఇన్చార్జి ఎం అంబర్ సింగ్**
**- లిటిల్ కాస్ ఎన్జీవో ఎన్ ప్రసాద్ ఆధ్వ ర్యంలో..**





**చర్ల మార్చి 23 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం** జిల్లా చర్ల మండలం పూసుగుప్ప సిఆర్పిఎఫ్ ఎఫ్ 81 బెటాలి యన్ సిఆర్పిఎఫ్ క్యాంపులో ప్రోగ్రాం ఇన్చార్జి ఎం.అంబర్ సింగ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పూసుకుప్ప గ్రామానికి చెందిన నిరుపేదలైన 34 మంది మహిళలకు లిటిల్ కాస్ ఎన్జీవో ఎన్ ప్రసాద్ ఆధ్వర్యంలో మహిళలకు 30 రోజులపాటు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లను మహిళలకు అంద జేయడం జరిగిందని తెలిపారు. మహి ళలు ఆర్థికంగా ఎదగాలని ఆదివాసీల అభివృద్ధి మా లక్ష్యం అని నిరుపేదలకు ఎప్పుడు సహాయ సహకారాలు అందించ డంలో సిఆర్పిఎఫ్ కీలక పాత్ర పోషిస్తుంద ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ కమాండెంట్ టి.సిజ్జు మహిళలు గ్రామ పెద్దలు సిఆర్పి సిబ్బంది పాల్గొ న్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం

**-పివైఎల్,పీడీఎస్‌యూ పిలుపు**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 23**: భగత్‌సింగ్,రాజగురు,సుఖదేవ్‌ల త్యాగ స్ఫూర్తితో సామ్రాజ్యవాద ,యుద్ధోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పివైఎల్,పీడీఎస్‌యూ నాయకులు పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సభలో రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్,జిల్లా నాయకులు సిద్దేశ్వర్, శ్రీకాంత్ మాట్లాడుతూ...ప్రపంచ దేశాలపై ఆధిపత్యం కోసం జరుగుతున్న యుద్ధాలు శాంతికి విరుద్ధమని ,ప్రతి దేశ సార్వభౌమాధికారాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. భగత్‌సింగ్ స్వప్నించిన నిజమైన స్వాతంత్ర్యం అంటే ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ లభించడమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఆర్. ఉదయ్,పివైఎల్ నాయకులు సిద్ధులు ,కుమారస్వామి, వెంకటేష్, కృష్ణ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## భూ ధాతలకు సన్మానం



**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 23(ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి నాలుగు గుంటల భూమిని బహూకరించడం అభినందనీయమని సర్పంచ్ బలి వీరన్న అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి మునుముందు మరింత చేయూతనివ్వాలని గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని అన్నారు. గ్రామంలో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్కు నాలుగు గుంటల భూమిని బహూకరించిన గుండెబోయిన నరసింహ, గుండెబోయిన పూజారి మల్లేష్ ,గుండెబోయిన శ్రీశైలం, బింగి ఎల్లమ్మలను సన్మానించారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లెబోయిన ప్రేమలత సాయి యాదవ్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, సిల్వేరు దుర్గయ్య, సాయి యాదవ్ ,చంద్రయ్య, డుంబాల రామచంద్రయ్య ,కారోబార్ శ్రీశైలం యాదవ్, గుండెబోయిన ఐలయ్య, సత్తయ్య ,మల్లయ్య ,బాలయ్య, నరసింహ, కసిరబోయిన పోశయ్య వల్లపు భగవంత్ రాసాల చిట్టెయ్య శ్రీశైలం, మల్లేష్, బింగి వేణు, గుండెబోయిన రవి, రాజు నరేష్, ఐలేష్, భూక్య దేవా, గుండెబోయిన బాలు యాదవ్ ,రాజు యాదవ్, మహేష్ ,బాలరాజు, కుమార్, రాసాల చంటి, మల్లేష్ పాల్గొన్నారు

## 'పది' పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**నల్లగొండ మార్చి 23 (ప్రజాదర్బార్)**పదవ తరగతి పరీక్షలు ముగిసేవరకు కేంద్రాలలో వసతుల కల్పనలో ఎలాంటి లోపం ఉండకూడదని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఐఏఎస్ అన్నారు. సోమవారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఉన్న 10వ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఎప్పటిలాగే ఉండాలని, ప్రత్యేకించి తాగునీరు, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, టాయ్ లెట్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని అధికారులకు చెప్పారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా కుండలలో తాగునీరు ఏర్పాటు చేయాలని పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రత ఏర్పాటు చేయాలని తనిఖీ పకడ్బందీగా నిర్వహించాలని,పూర్తి స్థాయిలో తనిఖీ తర్వాతే విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అధికారులను ఆదేశించారు.

# భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

## - డి వై ఎఫ్ ఐ మండల కార్యదర్శి భావన ఆదినారాయణ

**మేళ్లచెరువు మార్చి 23 ప్రజా దర్బార్** భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తితో యువతగా ముందుకు సాగాలని డివై ఎఫ్ ఐ మండల కార్యదర్శి భావన ఆదినారాయణ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు అమరులై 95 ఏండ్లు అవుతుందని అన్నారు. సోషలిజం మార్క్సిజం కమ్యూనిజం వైపు ఆకర్షితులై అనేక రచనలు చేశారని భారత దేశంలో జరుగుతున్న స్వతంత్ర పోరాటాన్ని సోషలిజం కోసం అంతర్జాతీయ కార్మిక వర్గం జరుపుతున్న మహా ఉద్యమంలో భాగమేనని భగత్ సింగ్ అన్నారని వారన్నారు. వారు జైల్లో ఉన్నప్పుడు జైలు బయట జరుగుతున్న సంఘటనలన్నిటిని సోలాపూర్ తిరుగుబాటు పెషావర్ తిరుగుబాటు చంద్ర సింగ్ గర్వాలి నాయకత్వంలో గర్వాలి సైనిక పటాలం వీరోచిత దికారం వగైరా అన్నిటిని గూర్చి తెలుసుకునే వారని తమ పోరాటం పిస్టల్, బాంబులపై ఆధారపడిందికాదని ప్రజల ప్రాధమీక అవసరాల తీర్చే దశగా అనగా సోషలిజం దశగా సమాజ పరివర్తన తమ పోరాట లక్ష్యమని భగత్ సింగ్ కోర్టులో చెప్పారని వారు తెలియజేశారు. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారితనాన్ని కూలదోసి కార్మిక వర్గ నియంత్రత్వాన్ని స్థాపించే విధంగా సమాజంలో మార్పు తీసుకురావడం విప్లమని భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ కృషి చేశారని వారన్నారు.

**- సాముల రామిరెడ్డి ఎన్నిక పట్ల హర్షం**
**- మేళ్లచెరువులో ఘనంగా సంబరాలు**

తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో హుజూర్నగర్ న్యాయవాది సాములు రామిరెడ్డి విజయం పట్ల మేళ్లచెరువులో సంబరాలు మిన్నంటాయి. న్యాయవాదులు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో మేళ్లచెరువులో మెయిన్ రోడ్ నందు సోమవారం సాయంత్రం బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు గ్రామ పెద్దలు మాట్లాడుతూ రాష్ట్రంలోని మొదటిసారి 100 ఓట్లు కూడా లేని హుజూర్నగర్ బార్ అసోసియేషన్ నుండి సామాన్య న్యాయవాది రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చెయ్యడం, మొదటి ప్రయత్నంలోనే 25 వేల ఓట్లున్న బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 25 సంవత్సరాలు హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా సాముల రామిరెడ్డి అందించిన సేవలను కొనియాడారు. ప్రస్తుత రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో విజయం సాధించడం రామిరెడ్డికే



సాధ్యమైందని పేర్కొన్నారు. అనంతరం బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయవాదులు కమతం నాగార్జున సాముల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాకనూరి భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ పందిళ్ళపల్లి శంకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఓబిసి జిల్లా అధ్యక్షుడు శెట్టి రామచంద్రరావు, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోగాల బాలవెంకట్ రెడ్డి, నాయకులు గజ్జల శంకర్ రెడ్డి, ముడెం శ్రీనివాస్ రెడ్డి సామల శ్రీనివాస్ రెడ్డి, నాగేళ్ల సత్యం, గజ్జెల రాజమోహన్ రెడ్డి, కందుల వెంకటేశ్వరరావు, బారెడ్డి వెంకటరెడ్డి,యారగోర్ల వెంకటప్పయ్య, కుటుంబారెడ్డి,రవీందర్, శంకర్ రెడ్డి భారీ సంఖ్యలో యువకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి

## -అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 23:** పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో,ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు.సోమవారం యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ,విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు.విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.కేంద్రంలో తాగునీరు,విద్యుత్,ఫ్యాన్లు వంటి సౌకర్యాలపై ఆరా తీశారు.పరీక్ష అనంతరం పేపర్ లను పోలీస్ బందోబస్తుతో భద్రంగా తరలించాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

## - మండల పార్టీ నాయకులు

**కామారెడ్డి జిల్లా దోమకొండ, మార్చి 23 ( ప్రజా ధర్బార్ )**రైతుల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పిటిసి సభ్యుడు తీగల తిరుమల గౌడ్. పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి. పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు. డైరెక్టర్ గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ. ఎన్నికల హామీల ప్రకారం గా రైతుబంధును రైతు ఖాతాలో వేసినట్లు చెప్పారు. ప్రతి ఒక్క రైతుకు దశలవారీగా ఐదు ఖాతాలో జమ చేస్తామని వివరించారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో హామీలను అమలు చేయలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తొమ్మిది వేల కోట్ల రూపాయలను రైతు భరోసా పథకం కింద విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా



ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం జరుగు తుంద న్నారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ మంజూరు చేయిస్తున్నాడని చెప్పారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రతి పేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని వివరించారు.

# పర్మారెడ్డి హిల్స్ లో,మూడు భవనాలు పాక్షికంగా కూల్చివేత,మరో రెండు భావనలు సీజ్

## - అనుమతుల ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలి
## - ఉల్లంఘనలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు
## - పట్టణ ప్రణాళిక విభాగం అధికారి సుధాకర్ హెచ్చరిక



**అత్తాపూర్ మార్చి 23(ప్రజాదర్బార్)**అత్తాపూర్ సర్కిల్--20 పరిధిలోని పర్మారెడ్డి హిల్స్ ఫేజ్--××లో అనధికార నిర్మాణాలపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝుళిపించారు.భారీగా పోలీసులను మోహరించి అనుమతులకు విరుదంగా నిర్మిస్తున్న భవనాలు పాక్షికంగా కూల్చివేశారు.సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం అధికారి సుధాకర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.పర్మారెడ్డి హిల్స్ లో టి.ఎస్.బి పాస్ కు విరుదంగా ప్లాట్ నం.6,12,32,42,57 లో సెల్లార్ తో కూడిన అదనపు అంతస్తులు,ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా నిర్మిస్తున్న మూడు భవనాలను పాక్షికంగా కూల్చివేసి,మరో రెండు భవనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు.జిహెచ్ఎంసి చట్టం--1955లోని సెక్షన్ 461(1) ప్రకారం ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.భవన



నిర్మాణంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని,లేని పక్షంలో కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.సర్కిల్ పరిధిలో ఎక్కడైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎలాంటి రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా చట్టం ప్రకారమే చర్యలు తీసుకుంటామని అన్నారు.



# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలుహో

**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ :**రైతులు పశువులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని పశు వైద్యాధికారి రాకేశ్ అన్నారు. సోమవారం మండలంలోని దరోగపల్లి గ్రామపంచాయతీలోహో సర్పంచ్ బొట్టుపల్లి క్రిష్ణవేణి హరీష్ తో కలిసి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రైతులు తప్పకుండ టీకాల కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు హరీష్,హో హోరైతులు, పశు వైద్య సిబ్బంది శివ,శేఖర్హో పాల్గొన్నారు.



# ఇప్పపహాడ్ గ్రామానికి తీరిన నీటి కష్టాలు

**కల్వకుర్తి మార్చి 23( ప్రజాదర్బార్)** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో నీటి కొరత లేకుండా ఇప్ప పహాడ్ గ్రామ సర్పంచ్ బెక్కెర సునీత రాజశేఖర్ రెడ్డి ముందస్తు చర్యలు చేపట్టారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో ఇప్పపహాడ్ గ్రామంలో నూతనంగా బోరు వేయించడం జరిగింది. బోరుకు కావాల్సిన మోటారుపంపును గ్రామ సర్పంచ్ బేక్కరి సునీత రాజశేఖర్ రెడ్డి తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. వేసవి కాలంలో ఇప్ప పహాడ్ గ్రామంలో నీళ్ల కొరత రాకుండా ఉండాలని సోమవారం నాడు మోటార్ ప్రారంభం చేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మ, ఉపసర్పంచ్ దుబ్బ భాగ్యరాణి



శివ, 7వ వార్డు సభ్యులు కొమ్ముగోని వెంకటయ్య గౌడ్, నాయకులు యెన్నం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి మిత్రులు చిన్నారి ప్రసన్నకు ఆర్థిక సహాయం

**మద్దూర్, మండల్ మార్చి 23 (ప్రజా దర్బార్)మద్దూరు:** తోటి మిత్రుడు చెన్నారెడ్డిపల్లి గ్రామ నివాసి , (పదో తరగతి 2008-09, ౚ ఇంటర్ బ్యాచ్ ) అయిన హనుమంతు గారి కుమార్తె ప్రసన్న.. వయస్సు 05 సం"లు., ఈ బాలిక తల సేమియా వ్యాధితో బాధపడుతున్న విషయం మనందరికీ తెలిసిందే..ఇందులో భాగంగానే మన మిత్రుడి కుమార్తెకు తల సేమియా చికిత్స నిమిత్తం బాల్య మిత్రులందరి తరఫున ఆర్థిక సహాయంగా, మన మిత్రునికి అండగా నిలవాలని మిత్రులందరూ స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయము.మనమిత్రులందరి సహకారంతో 40,051/- రూపాయలను బాలిక తల్లిదండ్రులకు అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమం విషయంలో ప్రత్యక్షంగాను



పరోక్షంగాను మీ మీ సహకారాన్ని అందించినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రీవెన్స్ డే - ఎస్పీ

**నల్లగొండ మార్చి 23 (ప్రజాదర్బార్)**జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే గ్రీవెన్స్ డే అని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ అన్నారు.గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది ప్రజలు తమ వ్యక్తిగత ,ఆర్థిక,భూ సంబంధిత సమస్యలను ఎస్పీ గారి దృష్టికి తీసుకురాగా ప్రతి ఒక్కరి ఫిర్యాదును విని, సంబంధిత అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు న్యాయం జరిగేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఎలాంటి సమస్య ఉన్నా ప్రజలు భయపడకుండా పోలీస్ శాఖను సంప్రదించాలని ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.



# అంచనూరు గ్రామంలో మహిళా సంఘ భవనం భూమి పూజ

## - గ్రామ సర్పంచ్ జనగామ నరేష్

**కామారెడ్డి జిల్లా దోమకొండ ,మార్చి 23 ( ప్రజా దర్బార్ )**కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని అంచనూర్ గ్రామంలో సోమవారం మహిళా సంఘం భవనం నిర్మాణం కోసం భూమి పూజ గ్రామ సర్పంచ్ జనగామ నరేష్ , ఉప సర్పంచ్ కందుకూరి ప్రభాకర్, ఎంపీడీఓ నీరుడి ప్రవీణ్ కుమార్ లు ప్రారంభిచారు. కార్యక్రమంలో ఐకెపీ ఏపీఎం శ్రీనివాస్ , సీ సీ వెంకట రాజ గౌడ్ మరియు సీ ఏలు వివోలు శోభ , రజిత గ్రామ పెద్దలు, రామ్ రెడ్డి నీరడి



సిద్ధరాములు, బాల బ్రహ్మం గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం

## -జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,

**భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మార్చి 23.**భూపాలపల్లి జిల్లా కేంద్రంలో లారీ ఆటో టిప్పర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు. "అరైవ్ అలైవ్ " కార్యక్రమంలో భాగంగా ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించబడుతోందన్నారు.ఈ శిబిరాన్ని హన్మకొండకు చెందిన శరత్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో నిర్వహిస్తు న్నారు.ఈ కంటి పరీక్షల శిబిరం రేపు అనగా ఈనెల 24 ఉదయం 9 గంటలకు, సింగరేణి కమ్యూనిటీ హాల్, బస్టాండ్ పక్కన నిర్వహించబడుతుంది.రోడ్డు ప్రమాదాలను నివారించడం, డ్రైవర్ల కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం వారి ప్రాణ భద్రతను పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యంగా ఉంది. డ్రైవర్లు తమ కంటి చూపును పరీక్షించించుకొని అవసరమైన చికిత్స పొందేందుకు ఇది మంచి అవకాశం.జిల్లాలోని ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్లు అందరూ




ఈ శిబిరానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

# పాఠశాలల యాజమాన్యాలకు ప్రభుత్వ స్కీమ్ కోసం ఆహ్వానం

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్,మార్చి 23:** తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ,2026-27 సంవత్సరానికి యస్.సి విద్యార్థుల కోసం బెస్ట్ అవైలెబుల్ స్కీమ్లో చేరడానికి ఆసక్తిగల ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల నుంచి ధరఖాస్తులు కోరింది. 1వ తరగతి (డే స్కాలర్) మరియు 5వ తరగతి (రెసిడెన్షియల్) ఇంగ్లిష్ మీడియం పాఠశాలలు ఈ స్కీమ్లో చేరడానికి అర్హత కలిగి ఉండాలి.పాఠశాలలు ప్రభుత్వ గుర్తింపు పొందినవి,గత 5 సంవత్సరాల్లో 10వ తరగతిలో కనీసం 90% ఉత్తీర్ణత సాధించాలి,మౌలిక సదుపాయాలు,బోధనా సిబ్బంది ప్రభుత్వ నియమావళి ప్రకారం ఉండాలి.దరఖాస్తులు 31.03.2026 లోపు సమర్పించాల్సి ఉంది.పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి కార్యాలయం,కలెక్టరేట్ భవనంలో రూమ్ నం.17 సంప్రదించాలని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పి.సాహితి ప్రకటన ద్వారా తెలిపారు.

# ప్రైవేటు హాస్పటల్స్ లో వైద్య ఆరోగ్యశాఖ తనఖీలు

**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 23(ప్రజాదర్బార్)**తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రైవేట్ హాస్పటల్ లను సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో రోగుల రిజిస్టర్ లను, ఆపరేషన్ల సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఓఎంసి హెచ్ యశోద, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సుమన్ కళ్యాణ్ పాల్గొన్నారు



# ప్రభుత్వ పాఠశాలలలో మూత్రశాలలు నిర్మాణం నెలాఖరులోగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ కె.హరిత



**మార్చి 23, :(ప్రజాదర్బార్)** ఆసిఫాబాద్ ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన మూత్రశాలల నిర్మాణాలు ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు తో కలిసి గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎ. పి. ఓ.లు, సాంకేతిక సహాయకులు, సెర్ప్ ఎ. పి. ఎం.లతో ఉపాధి హామీ పథకం, స్త్రీ నిధి రుణాలు, బ్యాంకు రుణాల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1084 ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా మూత్రశాలల నిర్మాణ పనులు ఈ నెల 31వ తేదీలోగా పూర్తి చేయాలని, ఆ దిశగా ఇంజనీరింగ్ అధికారులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మస్టర్ జనరేట్ చేసి బిల్లులు రూపొందించాలని, ఇంకా పనులు ప్రారంభం కాని చోట వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మండల సమాఖ్య భవనాలు, గ్రామ సమాఖ్య భవనాల నిర్మాణాలపై అధికారులు పర్యవేక్షించి నాణ్యత ప్రమాణాలు చేపట్టే విధంగా గుత్తేదారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పథకంలో కూలీల హాజరు శాతం పెంపొందించేలా అధికారులు కృషి చేయాలని, పని ప్రదేశాలలో త్రాగునీరు, నీడ, ఓ. ఆర్. ఎస్. సౌకర్యాలు ఉండేలా చూడాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాల అభివృద్ధి దిశగా స్త్రీ నిధి రుణాలు అందజేయాలని, మంజూరు చేసిన రుణాల రికవరీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. తీసుకున్న రుణాలు చెల్లించి తిరిగి అధిక రుణం పొందేలా స్వయం సహాయక సంఘాల మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవు

## - జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్ధిపేట జిల్లా ప్రతినిధి మార్చి 23 (ప్రజాదర్బార్)** :మాత శిశు ఆరోగ్య కేంద్రంలో సహజ ప్రసవాలు సంఖ్యను పెంచుతూ గర్భవతులకు మెరుగైన సేవలు అందించాలని హాస్పిటల్ యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశించారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేద గర్భిణీ స్త్రీలకు మంచి వైద్యం అందించడం కోసం ఆసుపత్రి భవనంతో పాటు అన్ని రకాల సదుపాయాలను కల్పించిందని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలోనీ డాక్టర్లు, నర్సులు, ల్యాబ్ సిబ్బంది ప్రతి ఒక్కరు గర్భిణీలకు ఓపికగా వైద్యం చెయ్యాలని ఆదేశించారు. ఆసుపత్రి లోపల అన్ని వార్డులు కలియ తిరిగారు. అప్పుడే పుట్టిన పిల్లలకు టీకాలను సక్రమంగా అందించాలని వార్డులలో గర్భిణీ స్త్రీ, పుట్టిన బిడ్డలకు మంచి వైద్యం అందించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీలలో మనో ధైర్యం నింపుతూ మంచి ఆహారపు నియమాలు, సహజ ప్రసవాలు జరిగేలా యోగ లాంటి కొన్ని యాక్టివిటీస్ తెలుపాలని డాక్టర్ లకు సూచించారు. సహజ ప్రసవాలు పెంచాలని తప్పనిసరి పరిస్థితి లో మాత్రమే ఆపరేషన్ చెయ్యాలని తెలిపారు. ఆసుపత్రిలో కొంత మంది డాక్టర్లు ఇతర సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నట్లు నా దృష్టికి వచ్చిందని వారి పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ డాక్టర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు పై అధికారి అనుమతి లేనిదే సెలవు తీసుకోవద్దని తప్పనిసరిగా ఆసుపత్రిలో లీవ్ లెటర్ పెట్టాలని తెలిపారు.

# వింజమూర్‌లో అక్రమ వెంచర్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

## - ప్రజలను మోసం చేస్తున్న ఫామ్‌ల్యాండ్ విక్రయాలు

## వెంటనే రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని ఆదేశాలు




**చింతపల్లి, మార్చి 23 (ప్రజా దర్బార్)**:వింజమూర్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 527లో ఏర్పాటు చేసిన వెంచర్"పై భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం చింతపల్లి మండల అధ్యక్షుడు ఆరెకంటి మురళి మాదిగ నల్గొండ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.ఆయన వివరాల ప్రకారం, సంబంధిత భూమిని ఫామ్‌ల్యాండ్ పేరుతో రంగురంగుల ప్రకటనల ద్వారా ప్రజలకు విక్రయిస్తూ, ఎలాంటి అధికార అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా ధరలు నిర్ణయించి అమ్మకాలు కొనసాగి స్తున్నారని ఆరోపించారు. గతంలో ఈ భూములు దళితు లకు చెందినవని, ప్రస్తుతం అక్కడ వారి కులదైవమైన ముత్యాలమ్మ దేవాలయం ఉన్నప్పటికీ, దేవాలయానికి స్థలం కేటాయించకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిఏారు. హైదరాబాద్‌కు సమీపంగా ఉందని చెప్పి ప్రజలను మభ్యపెడుతూ అక్రమంగా ప్లాట్ల విక్రయాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఇప్పటికే 04-02-2026న దేవరకొండ ఆర్డీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సోమవారం నల్గొండ జిల్లా కలెక్టర్‌ను కలిసి మరోసారి వినతి పత్రం అందజేశారు. ఫిర్యాదుపై స్పందించిన కలెక్టర్, ఆర్డీవో మరియు డీటీసీపీ అధికారులతో వెంటనే విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. అలాగే చింతపల్లి ఎమ్మార్వోకు ఫోన్ ద్వారా సూచనలు ఇస్తూ, సర్వే నెంబర్ 527లోని భూముల రిజిస్ట్రేషన్లు తక్షణమే నిలిపివేయాలని, వెంచర్‌లో ఎలాంటి పనులు నిర్వహించకూడదని ఆదేశించినట్లు సమాచారం.

# అనుమతులు సరే....

## - నిర్మాణం ముచ్చటేమిటి

## - పేరుకు మాత్రమే హెచ్ఎండిఏ అనుమతులు

## - మచ్చుకైనా కానరాని సెట్ బ్యాక్ - వింత పోకడలతో బిల్డర్ల మాయాజాలం

## - కన్నెర్రజేస్తున్న మున్సిపల్ కమిషనర్

**పటాన్ చెరు, మార్చి 23, (ప్రజాదర్బార్):** వింత పోకడలతో చిత్ర విచిత్ర వేశాలకు తెర లేపుతున్న బిల్డర్ల మాయాజాలం. బిల్డర్లు చెప్పేదొకటి.... చేసేది మరొకటి. ఫ్లాట్స్ కొనుగోలుదారులను పక్కదారి పట్టించడానికి ఓవైపు హెచ్ఎండిఏ అనుమతులు చూపుతూ... మరోవైపు నిబంధనలను తుంగలో తొక్కుతూ కనీస సెట్ బ్యాక్ లేకుండానే భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ధనార్ధనే ధ్యేయంగా అడ్డగోలు బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు చేపట్టడంలో ఇంద్రేశం బిల్డర్లకు ఎవరు సాటిరారని కొందరు బిల్డర్లు నిరూపించుకుంటున్నారు. హెచ్ఎండిఏ అనుమతులు తీసుకోవడంతోనే తమ పని పూర్తయినట్టుగా కొందరు మున్సిపల్ అధికారుల కన్ను కప్పడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో ఇంద్రదేశం మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన ఓ అధికారిని నమ్మించగలిగామని కొందరు బిల్డర్లు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఇంద్రేశం మున్సిపల్ పరిధిలోని నవ్యా తులసీలో ఓ బిల్డర్ బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారు. సదురు భవన నిర్మాణానికి హెచ్ఎండిఏ అనుమతులు తీసుకున్నట్టు సమాచారం. నిర్మాణ పనులు మాత్రం హెచ్ఎండిఏ నిబంధనలకు పూర్తిగా భిన్నంగా జరుగుతున్నాయి. హెచ్ఎండిఏ అనుమతులు ఉన్నాయంటూ టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బందిని సైతం నమ్మించడానికి శతవిధాలుగా ప్రయత్నిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అనుమతులు సరే... నిర్మాణం ముచ్చటేమిటి.... హెచ్ఎండిఏ అనుమతులు మాత్రమే ఉన్నాయి. నిర్మాణం మాత్రం బిల్డర్ కు నచ్చిన విధంగానే జరుగుతోంది. కాగ గత మున్సిపల్ కమిషనర్ ను బురిడీ కొట్టించామని తెగ గొప్పలు చెప్పుకున్న బిల్డర్ కు ప్రస్తుత గడ్డు పరిస్థితులు ఎదురవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తోంది. గ్రామపంచాయతీ అనుమతులు, హెచ్ఎండిఏ అనుమతులు వాటి విధి విధానాలపై పూర్తి అవగాహన కలిగిన ప్రస్తుత కమిషనర్ ముందు బిల్డర్లు కుప్పిగంతులు వేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ కొందరు బిల్డర్లు చిత్ర విచిత్ర వేషాలతో ఫ్లాట్స్ కొనుగోలుదారులను మోసగించాలనే ప్రయత్నాలు నిర్విరామంగా జరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికే అక్రమ భవన నిర్మాణాలపై మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి చాలా సీరియస్ గా ఉన్నట్టు కొందరు బిల్డర్లే గుసగుసలాడుకుంటున్నట్టు తెలుస్తోంది.

# రేపే గోడకొండ్లలో తైబజార్ కాంట్రాక్ట్ వేలం... పోటీకి సిద్ధమైన వ్యాపారులు!

## - మార్చి 24న గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం -- బకాయిలు లేనివారికే అవకాశం, ఏడాది కాలానికి కాంట్రాక్ట్ కేటాయింపు




**చింతపల్లి, మార్చి 23(ప్రజాదర్బార్)**:గోడకొండ్ల మాల్ వెంకటేశ్వర నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ ఆదాయ వనరులకు సంబంధించిన తైబజార్ కాంట్రాక్ట్‌ను ఈ నెల 24న వేలం ద్వారా కేటాయించనున్నట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి మురళీమోహన్ తెలిపారు. ఈ వేలం ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు అదే రోజున కనీసం ఒక గంట ముందుగా హాజరై నిర్దేశిత డిపాజిట్ చెల్లించి, గ్రామపంచాయతీ నిబంధనలను పాటించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కాంట్రాక్ట్ గడువు 2026 ఏప్రిల్ 1 నుండి 2027 మార్చి 31 వరకు అమల్లో ఉండనుందని తెలిపారు. వేలంలో పాల్గొనే వారికి గ్రామపంచాయతీకి ఎలాంటి పన్నులు లేదా బకాయిలు ఉండకూడదని, ఉన్న పక్షంలో ముందుగా చెల్లించి అర్హత పొందవచ్చని స్పష్టం చేశారు. పూర్తి వివరాల కోసం ఆసక్తిగల వ్యక్తులు గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించాలని అధికారులు సూచించారు.

# ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫైడ్ మోటివేషనల్ స్పీకర్లుగా గుండ్ల ఆంజనేయులు, మల్లెపాక రవీందర్




**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**మండల కేంద్రానికి చెందిన గుండ్ల ఆంజనేయులు, మల్లెపాక రవీందర్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముప్పై రోజుల ఆన్లైన్ శిక్షణలో మోటివేషనల్ స్పీకర్ మరియు ట్రైనర్ శిక్షణ పూర్తి చేసుకొని, ఈనెల21,22 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఆఫ్ లైన్ వర్క్ షాప్ లో భాగంగా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ నేషనల్ బోర్డు మెంబర్ నూనె సుదర్శన్,నల్లగొండ రీజియన్ అధ్యక్షులు కోట్ల సాయికిరణ్ గార్ల చేతుల మీదుగా సర్టిఫైడ్ స్పీకర్ మరియు ట్రైనర్గా సర్టిఫికెట్లు అందుకోవడం జరిగిందిఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాసం, టైం మేనేజ్మెంట్, గోల్ సెట్టింగ్,బెస్ట్ పేరెంటింగ్,సమర్థవంతమైన ప్రసంగ నైపుణ్యాలు,నాయకత్వ లక్షణాలు, విద్యార్థులు మరియు యువతను ప్రేరేపించే పద్ధతులు వంటి అంశాలపై సమగ్ర అవగాహన పొందారుఈ సందర్భంగా గుండ్ల ఆంజనేయులు గారు మాట్లాడుతూ,సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించడం అత్యవసరం. ఈ శిక్షణ ద్వారా మరింత బాధ్యతతో సేవ చేయగలుగుతాను" అని తెలిపారు. మల్లెపాక రవీందర్ గారు మాట్లాడుతూ,మోటివేషన్ అనేది మాటల్లోనే కాదు, ఆచరణలో కూడా కనిపించాలని. అందుకు ఈ శిక్షణ నాకు మార్గదర్శకంగా నిలిచింది" అని పేర్కొన్నారు. నల్లగొండ రీజియన్ సెక్రటరీ నారాయణ కవిత,కోశాధికారి కోట సరిత, డైరెక్టర్ ట్రైనింగ్ గూడూరు అంజిరెడ్డి,నారీసెల్ డైరెక్టర్ శ్రీలత గారు మరియు మెంటర్స్ ఆశ్రిత, భీష్మాచారి, విజయ్,సరిత,బాలు,రవీంద్రాచారి,రవీందర్ రెడ్డి మరియు శిక్షణ పొందిన సభ్యులు పాల్గొన్నారు వారంతా ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు గురూజీ గంప నాగేశ్వరరావు గారికి ధన్యవాదాలు తెలియజేశారు

# ఇందిరమ్మ లబ్ధిదారులకు అగ్రిమెంట్ పత్రాలు అందజేత

## - గ్రామ సర్పంచ్ ఐరేని నరసయ్య



**కామారెడ్డి జిల్లా దోమకొండ మార్చి 23 ( ప్రజాదర్బార్ )** దోమకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య అగ్రిమెంట్ పత్రాలను అందజేశారు. దీనికి ముందు ఇందిరమ్మ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో దోమకొండలో మొత్తం 152 ఇండ్లు మంజూరయ్యాయని వెల్లడించారు. అందులో 18 మంది ఇండ్లు నిర్మాణానికి ఆర్థికంగా లేక వారు పనులు చేయడం లేదని సర్పంచ్ ఐరేని నరసయ్య తెలిపారు. ఆర్థికంగా లేని నిరుపేదలను గుర్తించి అట్టి విషయాన్ని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన హ్యాస్ట్రోనిక్ కన్స్ట్రక్షన్స్ బెంగళూరు కంపెనీ ద్వారా 18 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రభుత్వం ఇచ్చిన మ్యాపు ప్రకారం శాశ్వతంగా ఇల్లు నిర్మించి ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రయ్య గారి అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సీతారాం మధు, దోమకొండ ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, మహమ్మద్, సిద్ధరాములు, రాములు, స్వామి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అన్యాయం జరిగితే సహించం: మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ



**వాంకిడి ప్రజా దర్బార్ మార్చి 23**వాంకిడి మండలంలోని పలు ప్రైవేట్ పత్తి, కందుల కొనుగోలు కేంద్రాల్లో సోమవారం ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు జక్కయ్య, మారుతి పటేల్, మోర్లే విశ్వనాథ్‌లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో పత్తి, కందుల తూకం, తేమ శాతం కొలతలను జాగ్రత్తగా పరిశీలించారు. అనంతరం రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారికిచ్చే ధరలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. చైర్మన్ మంగ మాట్లాడుతూ,"రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి ) దక్కేలా చూడటం మా లక్ష్యం. ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధర ఇచ్చి రైతులకు నష్టం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రతి తూకం కొలత పారదర్శకంగా జరగాలి. తూకంలో మోసం చేసిన మిల్లుల యజమానుల లైసెన్సులు రద్దు చేయబడతాయి. రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస వసతులు కూడా కేంద్రాల్లో అందించాలి" అని పేర్కొన్నారు. రైతులు దళారుల వద్ద మోసపోకుండా, నిబంధనల ప్రకారం తమ పంటను ఆరబోసి కేంద్రాలకు తీసుకురావాలని చైర్మన్ సూచించారు. కందుల ఎంఎస్పి ప్రస్తుతం ?8,000/క్వింటల్, అందుకు తగ్గకుండా విక్రయించమని రైతులకు చెప్పారు. తనిఖీ అనంతరం, కేంద్రాల రికార్డులను పరిశీలించి, చెల్లింపులు త్వరగా జరగేలా అధికారులు ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ శిక్షణతో ఓటరు జాబితా సరిదిద్దడంలో వేగం

## - చింతపల్లి మండలంలో బిఎల్ఓలు, పర్యవేక్షకులకు శిక్షణ



**చింతపల్లి, మార్చి 23 (ప్రజా దర్బార్)**:చింతపల్లి మండలంలో ఓటరు జాబితా సరిదిద్దే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు భాగంగా ప్రత్యేక సమగ్ర సవరణపై బూత్ స్థాయి అధికారులు (బిఎల్ఓలు)పర్యవేక్షకులకు శిక్షణ తరగతులు సోమవారం నిర్వహించబడ్డాయి. ఈ శిక్షణ కార్యక్రమానికి చింతపల్లి తహసీల్దార్ శ్రీమతి పి. విజయలక్ష్మి శ్రీ హాజరై, ఓటరు జాబితా సవరణలో పాటించాల్సిన విధానాలు, నిబంధనలను వివరించారు. ప్రతి అర్హుడైన ఓటరును జాబితాలో చేర్చడం, లోపాలు లేకుండా ఖచ్చితంగా సవరణలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సాంకేతిక సహాయకులు శేఖర్, శ్రీనివాసులు పాల్గొని, సాంకేతిక అంశాలపై బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని బిఎల్ఓలు మరియు పర్యవేక్షకులు ఈ శిక్షణలో పాల్గొన్నారు.

# మల్లన్న స్వామిని దర్శించుకున్న సీపీ రష్మీ పెరుమాళ్




**కొమురవెల్లి మార్చి 23 (ప్రజాదర్బార్) :** సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామిని సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్.రష్మీ పెరుమాళ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

**- వాణిజ్య పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి**

**- రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్ - రైతే దేశానికి వెన్నెముక, గడ్డి మందు నివారణకు ప్రత్యేక చర్యలు**

**- రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్**





**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 23 (ప్రజాదర్బార్):** రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని, రైతే దేశానికి వెన్నెముక అని రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ ఎస్ రాములు నాయక్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ లు అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా పర్యటనకు వచ్చిన వారు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఇందిరమ్మ ప్రభుత్వమని, రైతుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, వరి పంటనే కాకుండా వాణిజ్య పంటల వైపు రైతులను మళ్ళించే విధంగా వారికి అవగాహన కల్పించాలని అధిక లాభాలు కలిగిన ఆయిల్ పామ్, అంతర్ పంటల వేయడం ద్వారా రైతులు మరింత ముందుకు సాగుతారని తెలిపారు, మహబూబాబాద్ జిల్లాలో సారవంతమైన నేలలు ఉన్నాయని అందుకు తగిన విధంగా పంటలు వేయాలని హార్టికల్చర్, అగ్రికల్చర్ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి వారికి అవగాహన కల్పించాలన్నారు. గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో క్షణిక ఆవేశంతో గడ్డి మందు సేవించి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తొందరపాటు నిర్ణయాల వలన వారి జీవితాలను అగమ్య గోచరంలో వేసుకోవడం జరుగుతుందన్నారు, గడ్డి మందు నివారణకు కోసం వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారిని కలిసి కోరడం జరిగిందని అన్నారు, వివిధ కారణాల వలన ఆర్థికంగా నష్టపోయిన రైతు కుటుంబాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తూ చేదోడువాదోడుగా ఉందని అన్నారు, నాణ్యమైన విత్తనాలు ఎరువుల ఉత్పత్తికి సంబంధించి ఫర్టిలైజర్ షాపులు ప్రభుత్వం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,రైతు భరోసా, రైతు బీమా, పెట్టుబడి సహాయం, సన్నవడ్లకు 500 బోనస్, తదితర పథకాలను అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూదేశానికి రైతు ఆదర్శమని రైతుకు సంబంధించి ఎక్కడ లేని విధంగా వారి సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు, జిల్లాలో చిన్న చిన్న కలహాలు, కుటుంబ సమస్యలతో గడ్డి మందు సేవించి చనిపోవడం జరుగుతుందని, అలాంటి తొందర పాటు నిర్ణయాలు తప్పు అని భావించారు,రైతు, ఎస్సీ, ఎస్టీ బహుజనల సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు, అధిక మోతాదులో ఎరువులు ఫర్టిలైజర్స్ వినియోగిస్తే భూమి యొక్క సారవంతమైన బలాన్ని కోల్పోవడం జరుగుతుందని, తగిన మోతాదులో మాత్రమే ఎరువులను వినియోగించాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ సభ్యుల అభివృద్ధి కోసం ఆర్థిక సహాయాలను మంజూరు చేయడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ కమిషన్, రైతు కమిషన్ సభ్యులు వారి కృషి కోసం నిత్యం అందుబాటులో ఉంటారని ఆయన తెలియజేశారు, ఈ సమావేశంలో డిఏఓ సరిత, హార్టికల్చర్ అధికారి మరియన్న, జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, ఆర్ఎంవో డాక్టర్ జగదీష్, ఏ డి ఏ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ



**మహబూబ్‌నగర్. మార్చి23(ప్రజాదర్బార్):–** మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడే వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహించారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మంచి మార్కులు సాధించి ఇంటర్మీడియట్ గురుకుల పాఠశాలలో ఇంటర్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు అదేవిధంగా పై స్థాయి చదువులు చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జటంగి లింగమూర్తి ఎన్నిక



**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**మండల కేంద్రంలోని కరివిరాల కొత్తగూడెం గ్రామానికి చెందిన జటంగి లింగమూర్తి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నాయకులు హర్ష వ్యక్తం చేశారు సందర్భంగా లింగమూర్తి మాట్లాడుతూ ఈ ఎన్నికకు సహకరించిన బీసీ సంఘం నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు నాపై పెట్టిన బాధ్యతను తప్పకుండా నెరవేరుస్తానని ఈ సందర్భంగా తెలపడం జరిగింది

# పశువుల సంత వాయిదా

**- పంచాయితీ కార్యదర్శి టి.సురేష్**

**- మార్కెట్ ఆశీల్ వసూల్ నాలుగు లక్షల తోబ్బై వేలకు దక్కించుకున్న కూరం సారయ్య**



**చర్ల మార్చి 23 ప్రజా దర్బార్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** చర్ల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో భద్రాచలం పంచాయతీ డివిజనల్ అధికారి ఆదేశాల మేరకు మార్కెట్ ఆశీల్ వసూల్,పశువుల సంత బహిరంగ వేలం పాటకు పంచాయితీ సర్పంచ్ సామ్రాజ్యం అధ్యక్షతనలో పంచాయతీ కార్యదర్శి టి.సురేష్ సోమవారం నిర్వహించారు. ముందుగా నిర్వహించిన మార్కెట్ ఆశీల్ వసూల్ బహిరంగ వేలం పాటలో పాల్గొ న్న ప్రత్యర్థులతో పోటీపడి కూరం సార య్య నాలుగు లక్షల తోబ్బై వేలకు పాటలు దక్కించు కున్నారు.తదుపరి నిర్వహించిన పశువుల బహిరంగ వేలం పాటలో పంతొ మ్మిది మంది డిపాజిట్ కట్టి వేలం పాటలో పాల్గొన్నారు. పంచాయతీ అధికారి గత వారంలో నిర్వహించిన పశువుల బహిరంగ వేలం పాటలో నిలిచిపోయిన పాట ఇరవై ఐదు లక్షల దగ్గర నుండి తిరిగి వేలం పాట ప్రారంభించారు. పశువుల సంత బహిరంగ వేలం పాటలో నక్క రామకృష్ణ ఇరవై ఐదు లక్షల అరవై వేల రూపాయలకు వేలం పాట ప్రారంభిం చారు.సుమారు రెండు గంటలపాటు కొనసాగిన వేలంపాటలో పోటీదారులు ఎవరు ముందుకు రాలేదు.దింతో ప్రభు త్వ మద్దతు ధర రానందున వేలం పాటను తిరిగి వాయిదా వేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి వెల్లడించారు. వేలం పాటలో జరిగిన విధానాన్ని భద్రాచలం డివిజనల్ పంచాయతీ అధికారి,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పై అధికారుల ఆదేశాను సారం తదుపరి తేదిని ప్రకటిస్తామని పంచాయతీ కార్యదర్శి టి.సురేష్ తెలిపారు.

# అనుమానస్పద స్థితిలో మహిళ మృతి



**లోకేశ్వరం మార్చి 23 (ప్రజాదర్బార్)** అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి చెందిన ఘటన సోమవారం లోకేశ్వరం మండల పరిధిలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై అశోక్ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని పొట్పెల్లి(ఎం) గ్రామానికి చెందిన కదం లిఖిత(33) గత కొన్ని సంవత్సరాలుగా కడుపు నొప్పితో బాధపడుతుంది. తనకున్న అనారోగ్య సమస్యల కారణంగా పెళ్లి కూడా చేసుకోకుండా నొప్పి నివారణ కోసం మందులు కూడా వాడుతుంది. అయినప్పటికీ నొప్పి తగ్గలేదు. ఈ క్రమంలోనే ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మృతురాలు భోజనం చేసిన తర్వాత కడుపునొస్తుందని పడకగదిలోకి వెళ్లి పడుకున్నది. ఆ తర్వాత రాత్రి 10 గంటలకు తన తల్లి భోజనానికి పిలవగా నాకు ఆకలిగా లేదు మీరు తినండి అని చెప్పి పడుకున్నదని కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఆ తర్వాత ఆమె యొక్క కుటుంబ సభ్యులు కూడా నిద్రపోయారు. అనంతరం ఉదయం అందాజ 07:45 నిమిషాల ప్రాంతంలో లిఖిత పడకగదిలోకి వెళ్లి లేపగా ఆమె ఎంతకూ లేవకపోయేసరికి ఆమె తండ్రి వినాయకరావుకు చెప్పగా ఆమె చనిపోయినట్లు నిర్ధారణకు వచ్చారు. ఇట్టి విషయమై మృతురాలి సోదరి జాదవ్ అర్చన తన అక్క మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యాదు చేయటం జరిగింది. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నామని ఎస్ఐ అశోక్ పేర్కొన్నారు.

# కాముని చెరువు పునరుద్ధరణకు వేగం పెంచండి

**- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలు**





**హైదరాబాద్,మార్చి23(ప్రజాదర్బార్)** మూసాపేటలోని కాముని చెరువును హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సోమవారం సందర్శించారు.రెండో విడతలో అభివృద్ధి చేయనున్న 14 చెరువుల్లో ఇది ఒకటిగా ఉన్న నేపథ్యంలో స్థానికులు వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు.చెరువు అభివృద్ధి చేస్తే దోమల సమస్య,దుర్గంధం తగ్గుతాయని స్థానికులు పేర్కొన్నారు .ప్రస్తుతం దోమల సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు.చెరువు పునరుద్ధరణకు హెచ్ఎండీఏ నుంచి సాంకేతిక అనుమతులు రావాల్సి ఉందని అధికారులు వివరించగా,అవి రాగానే పనులు వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు.ఇంతలో దోమల నివారణ కోసం చెరువులోని మురుగు నీటిని తొలగించి,శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అలాగే కాముని చెరువు నుంచి మూసాయి కుంటకు వెళ్లే వరద కాలువ పనులను పరిశీలించి, సాంకేతిక లోపాలను వెంటనే సరిదిద్దాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు.వర్షాకాలానికి ముందే చెరువును పునరుద్ధరించి స్వచ్ఛమైన నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



నిర్మల్ ... మార్చి 23(ప్రజాదర్బార్ - (ప్రతినిధి) ఇందిరమ్మ ఇండ్లను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుమతులు లభించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంట వెంటనే పూర్తి చేస్తూ ఉండాలని పేర్కొన్నారు. చివరిదశ పనులు మిగిలి ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి, గృహ ప్రవేశాలు చేపట్టాలని అన్నారు. వారం వారిగా ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు గృహ ప్రవేశాలు పూర్తి చేసిన ఇండ్ల వివరాలు, ఆయా దశల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల వివరాలు అధికారుల ద్వారా సమీక్షించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, హౌసింగ్ పిడి రాజేశ్వర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన భగత్ సింగ్

**- భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం**

**- ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి**



**మునిపల్లి,ఫిబ్రవరి23 ప్రజాదర్బార్ :–**దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన భగత్ సింగ్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం పార్టీ మండల నాయకుడు రమేష్ గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని పరిదిలోని బుదేరా చౌరస్తాలో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ల వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ . విప్లవ వీరులను గురించి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమించి పోరాటం చేశారు ....మనుష్యులను చంపగలరేమో కానీ వారిలో ఉండే ఆశయాలను కాదు అని చాటి చెప్పిన వీరుడు భగత్ సింగ్ అని సమాజ స్థాపన కోసం మతద్మాదానికి వ్యతిరేకంగా పోరాడారని వారు తెలిపారు. స్వరాజ్యసాధన పోరాటంలో చిరు ప్రాయంలోనే ప్రాణాలను ఒదిలిన వీరుడు భగత్ సింగ్ అని కొని ఆడారు.ఈ కార్యక్రమంలో మల్లేశం, శేఖర్, యాదగౌడ్, ఖాజామియా, అంజన్న, శేఖర్, సురేష్, స్వామి, చంద్రయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎల్ టి రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**- మరిపెడ అదనపు ఎస్ఐ కోటేశ్వర రావు చేతుల మీదుగా రూ. 35 వేలు అందజేత**



**మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 23:–** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం లచ్యా తండాకు చెందిన గూగులోత్ బాలాజీ ఇటీవల మృతి చెందాడు. మృతునిది నిరుపేద కుటుంబం కావడంతో ఆ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఎల్ టి రాక్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో రూ. 35 వేలు సమకూర్చారు. ఇట్టి నగదును మరిపెడ అదనపు ఎస్ఐ కోటేశ్వరరావు, సర్పంచ్ గుగులోత్ సరోజ నరేందర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు ఆదివారం రాత్రి అందజేశారు. బాధిత పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన ఎల్ టి రాక్ స్టార్ యూత్ సభ్యులను ఎస్ఐ అభినందించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు సరోజ నరేందర్, వార్డ్ మెంబర్ గుగులోతు లక్ష్మణ్, యువకులు అశోక్, సుధాకర్, భాస్కర్, తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్క మహంకాళి బీరప్ప కామరాతి పండుగ వైభవంగా.పాల్గొన్న మాజీ సర్పంచ్ గోదాదేవి సత్యం. మంగమ్మ నిట్ట నారాయణ



**ఆమనగల్ ప్రతినిధి మార్చి 23ప్రజా దర్బార్.** రంగారెడ్డి శెట్టిపల్లి గ్రామంలో బీరప్ప పండుగ కూర్మ గొల్లలు ఎంతో దైవభక్తితో అంగరంగ వైభవంగా నిర్వహించారు నిర్వహణ నిర్వహణ కార్యక్రమంలో ఒగ్గు పూజారులకు మాజీ సర్పంచ్ 10116మరియు50116. ఒగ్గు పూజారులకు అందజేశారు మాజీ సర్పంచ్ సత్యం గోదాదేవి అందజే శారు గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు దైవభక్తికి నిర్వహించినట ువంటి నా వంతు సహాయ సహకారాలు అందజేస్తానని వారు తెలిపారు ఒగ్గు కార్యక్రమంలో ఒగ్గు పూజారులు మన వైస్ ఎంపీపీ నిట్ట మంగమ్మ నారాయణ కొండల్ పర్వతాలు అర్జున్ రావు యాదయ్య సాయిలు గణేష్ మధు

కురుమ సంఘ సభ్యులు ఒగ్గు భక్తులు పాల్గొన్నారు

# సాహిత్ భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిద్దాం



**మద్దూర్, మండల్ మార్చి 23( ప్రజా దర్బార్)** మద్దూరు మండలం అప్పిరెడ్డిపల్లి గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా స్మరించు కుంటూ నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగాశాఖ నాయకులు మాట్లాడుతూ. యూద్దోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకిద్దాం. విద్వేషాలు సృష్టించే బీజేపీ నేతలు వాళ్లే దేశభక్తులుగా ప్రచారం చేసుకుంటూ దేశాన్ని దేశ సంపదను పెట్టుబడి దారులకు అమ్మేయడమే వాళ్ళ పనిగా పెట్టుకున్నారు. ఈ అంశాన్ని బయటికి రాకుండా యువతను, ప్రజలను మభ్య పెట్టడానికి దేశ భక్తి పేరుతో చిచ్చులు పెట్టడం జరుగుతున్నది. ఉద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా వాళ్ల భవిష్యత్తుని అంధకారం చేస్తున్నారు. డ్రగ్స్ గంజాయి మద్యం విచ్చలవిడిగా సరఫరా చెయ్యడం వలన ప్రజల బతుకులు చిత్రమవుతున్నాయి. ప్రజా వ్యతిరేక విధానాల పంపిస్తున్న దేశంలో బిజెపి రాష్ట్రంలో కాంగ్రెస్ నేతంగా.. షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, డ్రగ్స్ గంజాయి మద్యం నివారించాలని యవకులు ,విద్యార్థులు పోరాటం తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోశా జిల్లా ఉపాధ్యక్షుల్ ఆంజనేయులుశా అంజి లాలూ అంజి , మహిపాల్,శాఖ,నాయకులు శ్రీహరి యాదవ్శా గ్రామ నాయకులు మల్లేష్ అంజి మాధవులు = వెంకటేష్ తదిపరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ - రాజ్ గురు 95వ వర్ధంతి

## - అమర వీరుల త్యాగాలు చిరస్మరణీయం
## - యువత సమాజ మార్పుకు ముందుకు రావాలి

**తుర్కయంజాల్, మార్చి 23 (ప్రజా దర్బార్)**ఆదిభట్ల సర్కిల్ తుర్కయంజాల్ డివిజన్ పరిధిలో అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి రోడ్డులోని భగత్ సింగ్ చౌరస్తా వద్ద షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 95వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అమర వీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి. శివకుమార్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఉరికొయ్యలను సైతం లెక్కచేయకుండా బ్రిటిష్ వలస పాలకులపై వీరోచితంగా పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. భవిష్యత్తు తరాలకు స్వేచ్ఛా భారతాన్ని అందించేందుకు వారు చేసిన త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. భగత్ సింగ్ కలలుగన్న సమ సమాజం కుల, మత భేదాలు లేని, ధనిక పేద తారతమ్యాలు లేని, అవినీతి రహిత భారత నిర్మాణం నేటికీ సాధించాల్సిన లక్ష్యమని తెలిపారు. అయితే నేటి యువత ఆ దిశగా పూర్తిగా పయనించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు, ముఖ్యంగా డ్రగ్స్ వంటి సామాజిక విపత్తులకు దూరంగా ఉండి క్రీడలు, సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ జిల్లా మాజీ నాయకుడు కాటం రాజు మాట్లాడుతూ, మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఎదుర్కొని సెక్యులర్, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ద్వారానే భగత్ సింగ్‌కు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం బనేగా చట్టాన్ని తీసుకురావాలని, విద్యా పాఠ్యాంశాలలో భగత్ సింగ్ జీవిత చరిత్రను చేర్చాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి రోడ్డును అధికారికంగా భగత్ సింగ్ చౌరస్తా గా నామకరణం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఇంకా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌కు వద్దు స్పోర్ట్స్ ముద్దు నినాదంతో జిల్లా వ్యాప్తంగా యువజనోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో క్రికెట్, కబడ్డీ,




వాలీబాల్ పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలు, రక్తదాన శిబిరాలు, యువ కవుల-గాయకుల సమ్మేళనం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు శ్రీకాంత్, కుంచపు శివ, వివేక్, గణేష్, గండికోట శివ, అజయ్, ప్రసాద్, నరసింహ, సుందరమ్మ, మణెమ్మ, సయ్యద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి లో 96 దరఖాస్తులు

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి 23 మార్చి( ప్రజాదర్బార్ ప్రతినిధి ) :** కామారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ వివిధ సమస్యలపై వచ్చిన ఆయా శాఖలకు సంబంధించిన 96 అర్జీలను అర్జీదారుల నుండి స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన అర్జీలను అత్యంత ప్రాధాన్యతగా గుర్తించి తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి లో ~జాజూదీ మధుమోహన్, సీఈఓ చందర్, =ఖూ వీణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడవులను కాపాడితేనే దేశం సుస్థిరంగా

## - కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి, 23 మార్చి, ( ప్రజా దర్బార్ ప్రతినిధి ):**అడవులను కాపాడితేనే దేశం సుస్థిరంగా ఉంటుం దని పేర్కొంటూ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్యక్రమం ప్రపంచ అటవీ దినోత్స వం, పిచ్చుకల దినోత్సవాలను పురస్కరించుకుని జిల్లా కేంద్రం లోని డిగ్రీ కళాశాల వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. అటవీ శాఖ కార్యా లయం నుంచి డిగ్రీ కళాశాల వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అధికారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్ష ణ మీద నినాదాలు



చేశారు. ముఖ్య అతిథు లుగా వచ్చిన కలెక్టర్, ఎస్పీ కళాశాల ఆవరణలో మొక్క లు నాటారు. ప్రతి విద్యార్థి కోసం ఒక మొక్క ఒక విద్యార్థి" ప్లాన్‌ను సూచిస్తూ, ప్రతి పుట్టినరోజున ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిచ్చుకల సంరక్షణ కోసం ఇంటి వద్ద నీటి గిన్నెలు ఉంచడం, చిన్న గూళ్ల ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించా రు. ఎస్పీ రాజేష్ చంద్ర ప్రాణవాయువే జీవన ఆయుధమని గుర్తు చేస్తూ, అడవులు, చెట్లు మన జీవనాధారాలని పేర్కొన్నారు. సమావేశంలో సారధి కళాకారులు "చెట్టూ చెట్టమ్మను నేను... చెట్టును నేనురా... మనిషి మనుగడకు జీవం పోసే అమ్మ" వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో,నినాదాలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అటవీ శాఖ అధికారిణి నిఖిత, ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి, ప్రిన్సిపాల్ సహా స్థానిక అధికారులు, పోలీస్, అటవీ శాఖ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ స్ఫూర్తిని నేటి యువతరం కొనసాగించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ

**లక్ష్మీదేవి పల్లి మార్చి 23 ప్రజా దర్బార్ :**స్వాతంత్ర సమరయోధుడు బ్రిటిష్ ప్రభు త్వాన్ని గడగడలాడించిన యువ కిశోరం షాహిద్ భగత్ సింగ్ 95 వ వర్ధంతి పాల్వంచలో గల స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పట్టణ కార్యదర్శి పి తులసీరామ్ అధ్యక్షతన,ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథి గా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వారి దోపిడీకి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం చిన్న వయసులోనే తన సహచ రులు రాజగురు,సుఖదేవ్ తో కలిసి ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తిగా దేశ ప్రజ ల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వారి స్ఫూర్తిని నేటి యువతరం కొనసా గించాలని అదే భగత్ సింగ్ కి మనమిచ్చే నివాళి అని అన్నారు. సామ్రాజ్యవాదం మరొకసారి అమెరికా నాయకత్వంలో విస్తరిస్తా ఉందని ఇందులో భాగమే ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి యుద్ధం చేస్తు న్నారని వెనిజులా పై దాడి చేసి అధ్యక్షుడి కుటుంబాన్ని కిడ్నాప్ చేసే నీచమైన చర్య లకు పాల్పడ్డారని,



ఆయా దేశాల సంప దపై కన్నేసిన సామ్రాజ్యవాదులు చిన్నపి ల్లలతో సహా మహిళల్ని వేలాది మంది ప్రజల్ని చంపుతున్నారని ఈ యుద్ధం వల్ల ప్రపంచ ప్రజలపై ధరల ప్రభావం తీవ్రంగా పడుతుందని ఇంత జరుగుతున్న భారత ప్రధాని నోరు మెదపకపోవడం శోచనీ యమన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో యువతీ యువకులు భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు కే సత్య ఎస్ కే నిరం జన్ వి సత్యవాణి వింజ రాములు ఎస్.కె రెహమాన్ హమాలి గట్టయ్య యాకూబ్ విష్ణు సోమయ్య వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై బీజేపీ ఆగ్రహం

## - అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన నేతలు అరెస్ట్

**తుర్కయంజాల్, మార్చి 23 (ప్రజా దర్బార్)**కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన తుర్కయంజాల్ డివిజన్ భారతీయ జనతా పార్టీ నాయకులను సోమవారం ఆదిభట్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అసెంబ్లీ వైపు కదిలిన బీజేపీ శ్రేణులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని భావించిన పోలీసులు ముందస్తు జాగ్రత్త చర్యగా వారిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హామీలు అమలు చేయాలి -- ప్రజలను మోసం చేయొద్దన్ని తుర్కయంజాల్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను



కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేయడం సరికాదని తీవ్రంగా విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, వెంటనే అమలు చేయకపోతే ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోబచ్చి గళ్ళ రమేష్, నరసింహ గౌడ్, నందగిరి సురేష్ గౌడ్, గుండా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్,రాజగురు,సుఖదేవ్‌లకు విప్లవ జోహార్లు

## -సీపీఎం జిల్లా కార్యాలయంలో ఘన నివాళి

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 23:** దేశ స్వాతంత్రం కోసం 23 ఏళ్ల వయసులో ఉరి ఖంభం ఎక్కి బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొన్న భగత్ సింగ్,రాజగురు,సుఖదేవ్‌ల చిత్ర పటాలకు సీపీఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యాలయంలో పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ,వీరుల మరణం వృధా కాదని,నాటి స్ఫూర్తితో నేటి పాలకుల మతోన్మాద విధానాలను ఓడించేందుకు ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



కొండమడుగు నర్సింహా,బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు బోలగాని జయరాములు, కోమటిరెడ్డి చంద్రారెడ్డి,మాయ కృష్ణ,దయ్యాల నర్సింహా,వనం ఉ పేందర్,పల్లెర్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేయాలని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత

**కామారెడ్డి జిల్లా దోమకొండ, మార్చి 23 (ప్రజా దర్బార్ )**దోమకొండ మండలంలోని ముత్యంపేట్ రోడ్డు నిర్మాణ పనులను జాప్యం చేయకుండా తక్షణమే పున: ప్రారంభించి పూర్తి చేయాలని తహసీల్దార్ కు సోమవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. పార్టీ సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ: గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ 25 కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి శాఖ ద్వారా నర్సన్నపల్లి, క్యాసంపల్లి, రాఘవపూర్, ముత్యంపేట్ మీదుగా దోమకొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం మంజూరు చేయించారు. అట్టి పనిని ప్రారంభించి మూడు సంవత్సరాలు గడిచిపోయింది. ఇందులో భాగంగా ముత్యంపేట్ నుండి దోమకొండ వరకు కంకర రోడ్డు వేసినారు. కంకరపై నీరు సరిగ్గా పట్టక కంకర లేచిపోయి రాక, పోకలకు ఇబ్బంది కలుగుతున్నది. దీనితో పాటు ప్రమాదకరంగా



మారింది. ప్రయాణికులు కంకర ఉండటంతో వారి వాహనాలు అదుపు తప్పి క్రింద పడిపోతున్నారు. ఇకనైనా ఆర్ అండ్ బి సంబంధిత అధికారులు కాంట్రాక్టర్ యుద్ధ ప్రాతిపదికపై చొరవ తీసుకొని తక్షణమే పనులు పునః ప్రారంభించి బీటీ రోడ్డు పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలకు తక్షణ పరిష్కారం

## - అదనపు కలెక్టర్ భాస్కర్ రావు





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 23:** ప్రజావాణిలో స్వీకరించే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరించారు. మొత్తం 52 అర్జీలు అందినట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆలస్యం లేకుండా పరిష్కరించాలన్నారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందిన అర్జీలలో రెవెన్యూ శాఖకు 39,డివిజనల్ పంచాయతీకి 5,అలాగే జిల్లా మేనేజర్ సివిల్ సప్లై,జిల్లా గ్రామీణ అభివృద్ధి,ఉపాధి శాఖ,సివిల్ కోర్టు,లీగల్ సర్వీస్ అథారిటీ,జిల్లా మార్కెటింగ్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (యూనిట్-1),పంచాయతీ రాజ్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జెడ్పీ సీఈఓ శోభారాణి,జిల్లా అధికారులు నాగిరెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించిన కలెక్టర్ చిత్రా మిశ్రా

**హుజురాబాద్/ ఇల్లందకుంట ప్రతినిధి, మార్చి 23 (ప్రజాదర్బార్):** అపర భద్రాద్రి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా ఆలయ ప్రాంగణాన్ని పర్యవేక్షించారు బ్రహ్మోత్సవాల సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు భక్తుల సౌకర్యార్థం తాగునీటి సరఫరా పారిశుద్ధ్య నిర్వహణ తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి వాహన రాకపోకలకు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు భద్రతపరంగా అతి బందోబస్తు ఏర్పాటు చేసి ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మి కిరణ్. అశ్విని తానాజీ వాకిడి



ఆర్డీవో రమేష్ ఏసిపి మాధవి తాసిల్దార్ భాస్కర్ ఎంపీడీవో రాజేశ్వరరావు ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు ఆలయ కమిటీ సభ్యులు శ్రీ లక్ష్మీనారాయణ ఎస్ఐ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి పలు శాఖల అధికారుల డుమ్మా

**ప్రజాదర్బార్ : నసురుల్లాబాద్ : మార్చి 23** ప్రజాదర్బార్. బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నసురుల్లాబాద్ మండల సమీకృత భవనంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పలువురు అధికారులు డుమ్మా కొట్టారు. ప్రజల సమస్యలు వినిపించేందుకు ఏర్పాటు చేసిన ఈ వేదికకు పలు శాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ఫిర్యాదుదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ సువర్ణ, మండల అభివృద్ధి అధికారి రవీశ్వర్ గౌడ్, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రతినిధి పద్మ, వ్యవసాయ శాఖ అధికారి భవాని మాత్రమే హాజరయ్యారు. గ్రామీణ జల వనరుల విభాగానికి చెందిన సహాయ ఇంజనీరు అశ్విని గైర్హాజరు కాగా, వారి విభాగం తరఫున హెల్పర్ రాజు హాజరై వినతులను స్వీకరించారు. ఇతర శాఖల అధికారులు గైర్హాజరు కావడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దార్ వివరణ కోరగా, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసే అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం




చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి శాఖ అధికారి తప్పనిసరిగా హాజరు కావాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యం కొనసాగితే సహించబోమన్నారు. డుమ్మా కొట్టిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని న్యాయం జరిగే వేదికగా నిలబెట్టేందుకు అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com